## మరణంలోనూ వీడని బంధం

**షాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
ఒకరి మరణాన్ని మరొరు తట్టుకోలేకపోయారు. భర్త మరణ వార్త విన్న భార్య గుండెపోటుతో మృతి చెందింది. ఈ విషాద సంఘటన రం గారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, మృతుల కుమారుడు రమేష్ తెలిపిన వివరాల మేరకు... హైతాబాద్ కు చెందిన అన్నె ప్రసాదావు (83), అన్నె పార్వతి (72)లు దంపతులు ఇద్దరు ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. బుధవారం రాత్రి ప్రసాదరావు అస్వస్థ కు గురికావడంతో హైతాబాద్లో ని ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. అక్కడి వైద్యులు సీరియస్ గా ఉందని చెప్పడంతో శంషాబాద్ లోని ఆస్పత్రికి తీసుకువెళ్తుంగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. భర్త మరణవార్త తెలియగానే భార్య పార్వతి గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయింది. వైద్యులు ఆమెను పరిశీలించి మృతి చెందిందని చెప్పారు. భార్యాభర్తలు ఇద్దరు ఒకేసారి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుమకున్నాయి. వారికి గ్రామంలోని స్మశానవాటికలో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## రేషన్ కార్డు దరఖాస్తులకు అదనపు చార్జీలు వసూలు

**ధారూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
కొత్త రేషన్ కార్డు దరఖాస్తులు పెట్టుకుంటే అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారని బాధితుడు వాపోయాడు. ధారూర్ మండల కేంద్రంలో ని మీసేవలో దోర్నాల గ్రామానికి చెందిన మహిపాల్ కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేయడానికి వెళ్ళాడు. అయితే అక్కడ దరఖాస్తు పూర్తయిన తర్వాత ప్రభుత్వం 45 రూపాయలు ఫీజు పెడితే, నిర్వాహకులు 60 రూపాయలు వసూలు చేస్తున్నారని వాపోయాడు. ఇదే విషయంపై తాసిల్దార్ కు ఫోన్ చేయగా లేపకపోవడంతో, జూనియర్ అసిస్టెంట్ భీమేష్ కు ఫోన్ చేసి మాట్లాడించిన కూడా వినకపోవడంతో గురువారం మహిపాల్ తహసిల్దార్ కు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

## వేయి పడకల ఆసుపత్రి నిర్మాణ పనుల పరిశీలన

**-వచ్చె డిసెంబరు నాటికి నిర్మాణ పనుల పూర్తికి చర్యలు**
**-మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి**
**-కొనసాగుతున్న ఏడు అంతస్థుల భవన నిర్మాణ పనులు**


మేడ్చల్ జిల్లా పరిధిలోని అల్వాల్‌లో నిర్మిస్తున్న టీమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి,పాల్గొన్న సంబంధిత అధికారుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 7, ప్రభాతవార్త**
అల్వాల్‌లో నిర్మిస్తున్న వేయి పడకల (టీమ్స్) ఆసుపత్రి భవన నిర్మాణ పనులను మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి సందర్శించి పరిశీలించారు. గురువారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని అల్వాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం వెయి పడకల ఆసుపత్రిని నిర్మిస్తుండటంతో జిల్లా కలెక్టర్ సందర్శించి పనులను పరిశీలించారు. ఈ ఆసుపత్రి నిర్మాణ పనులు ఎప్పటి వరకు పూర్తి చేస్తారని, ఇంకా ఎన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయని ఇంజనీరింగ్ అధికారులను సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నర్సింగ్ కాలేజ్ ఎక్కడ నిర్మిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పరిపాలన పరమైన అనుమతులు కొరకు సంబంధిత కార్యదర్శిలతో మాట్లాడుతానని కలెక్టర్ తెలిపారు. ఈ ఆసుపత్రి భవన నిర్మాణం 7 ఏడు అంతస్థుల లో నిర్మాణం జరుగుతున్నట్లు, వచ్చె డిసెంబరు నెలనాటికి నిర్మాణ పనులు పూర్తి కానున్నట్లు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అదే విధంగా ఆసుపత్రి నిర్వాహణ కు అవసరమైన భారీ వైద్య పరికరాలు అమర్చేందుకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టటం జరుగుతుందన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతూ ఉన్నాయి. ఈ ఆసుపత్రి భవన నిర్మాణ అన్ని విభాగాలను సందర్శించి జరుగుతున్న నిర్మాణ పనులను కలెక్టర్ మనుచౌదరి పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో అల్వాల్ మండల తహసీల్దార్ రాములు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దొంగరోడ్డుపై యధేచ్చగా చెట్ల నరికివేత

**-పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు**


రోడ్డుపై నా ఉన్న చెట్లను నరికి వేస్తున్న దృశ్యం

**తలకొండపల్లి ఆగస్టు 6 ,ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ చెట్లు పెంచాలని, ప్రభుత్వ ప్రైవేటు స్థలాలలో సైతం మొక్కలు పెంచి పర్యావరణానికి సహకరించాలని కోరుతూ పెద్ద ఎత్తున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటనలు ఇవ్వడమే కాకుండా నిధులు సైతం ఖర్చు చేస్తున్నాయి. మరోవైపు కొంతమంది రోడ్డుపై ఉన్న చెట్లను యధేచ్చగా నరికి వేస్తున్న ఫారెస్ట్ అధికారులు కానీ ,అధికారులు కానీ కన్నెత్తి చూడడం లేదని పలువురు మండల ప్రజలు విమర్శిస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల దొంగరోడ్డు పై గల ఉన్న చెట్లను కొంతమంది విద్యుత్ స్తంభాల పేరుతో యాతేచగా చెట్లు నరికివేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలు క్రితం రోడ్డుపై పెట్టిన వేప, మామిడి చెట్లను తను ఇస్తారీతినా నరికి వేస్తున్నారు. మండలంలోని ఏ గ్రామంలోనైనా రైతులు తమ పొలాలు చదును చేసుకునే క్రమంలో ఏపుగా ఉన్న చెట్లను నరికి వేసినచొ వెంటనే స్పందించే ఫారెస్ట్ అధికారులు రోడ్డుపై ఉన్న చెట్లను నరికి వేయడంతో ఫారెస్ట్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని పలువురు తెలియపరుస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను ప్రజల సౌకర్యం మేరకు కొట్టివేయవలసి ఉన్నప్పటికీ సంబంధిత ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వవలసిన అవసరము ఉందని అయినా అవేవి పట్టించుకోకుండా, విద్యుత్ స్తంభాల కాంట్రాక్టర్ తను ఇష్టా రీతిన రోడ్డుపై ఉన్న చెట్లను నరికి వేసుకుంటూ పోతున్నారని, పర్యావరణానికి ఎంతో మేలు చేసే చెట్లను తన అవసరం మేరకు నరికి వేయడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రజలు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఫారెస్ట్ ,అటవీశాఖ ఫారెస్ట్ అటవీశాఖ అధికారులు చెట్లను నరికి వేసిన వారిపై గట్టి చర్యలు తీసుకొని చెట్లను రక్షించవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువులు తెలియపరుస్తున్నారు. కురిపిస్తున్నరూ. ప్రశ్నిస్తున్న ప్రశ్నివేయడంతో ఇబ్బందులు ఉండిందని రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను నరికి వేసినచొ మళ్ళీ కొత్తగా మొక్కలు నాటి పెంచవలసి నా ఆవశ్యకత ఉంటే బాగుంటుందని పలువురు ఆయా గ్రామాల ప్రజల వ్యక్తపరుస్తున్నారు.

## కంటి వెలుగు అద్దాలు చెత్త కుప్పలోకి..

**-కెసిఆర్ బొమ్మ ఉన్నందుకే చెత్త కుప్పలో పారవేసిన వైనం**
**-అర్హులకు అద్దాలు పంపిణీ చేయకపోతే ఆందోళన చేస్తాం : శుభప్రద్‌పటేల్**


ఆలంపల్లి-కొత్తగడి శివారులో చెత్త కుప్పలో పారవేసిన కంటి వెలుగు అద్దాల సంచులు

**వికారాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త ః**
గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకం జనాధరణ పొందింది. నిరుపేదలైన వృద్ధులు, కంటి చూపు మందగించిన వారి కోసం కంటి వెలుగు పథకం ద్వారా కంటి పరీక్షలు జరిపి ఉచితంగా అద్దాలు పంపిణీ చేశారు. దీంతో పేదల కళ్ళల్లో వెలుగు నింపారని కేసీఆర్ పై ప్రశంసలు కురిపించారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడంతో కంటి వెలుగు పథకం కనుమరుగైంది. దానికి తోడు కేసీఆర్ బొమ్మ ఉన్న కంటి అద్దాలు సైతం పంపిణీ చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు ఇష్టపడలేదు. దీంతో నిల్వ ఉంచిన కంటి వెలుగు అద్దాలను చెత్త కుప్పల్లో పారవేశారు. ఇది గమనించిన బీఆర్ఎస్ నాయకులు ఒక్కసారిగా కాంగ్రెస్ ప్రభుత్వంపై మండి పడ్డారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆలంపల్లి, కొత్తగడి శివారు మద్యలో ఉన్న చెత్త డంపింగ్ యార్డు వద్ద గురువారం కంటి వెలుగు అద్దాలు ఉన్న సంచులు దర్శనమిచ్చాయి. వీటిని బీసీ కమీషన్ మాజీ సభ్యులు ఎన్.శుభప్రద్‌పటేల్ ఫోటోలు, వీడియోలు చిత్రీకరించి సోషల్ మీడియా వేదికగా ప్రస్తుత ప్రభుత్వాన్ని నిలదీశారు. ఏ ప్రభుత్వం అయినా మంచి పథకాలను అమలు చేసి ప్రజలకు మేలు చేకూర్చే విధంగా కృషి చేస్తుందని, ప్రస్తుత ప్రభుత్వం కేసీఆర్ బొమ్మ ఉన్న కంటి వెలుగు అద్దాలు పంపిణీ చేసేందుకు ఇష్టపడకపోవడం సిగ్గు చేటని విమర్శించారు. నిరుపేదలకు పంపిణీ చేయాల్సిన కంటి వెలుగు అద్దాలను చెత్త కుప్పలో పారవేయటం హేయమైన చర్య అని ఉద్ఘాటించారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పంధించి నిల్వ ఉన్న కంటి వెలుగు అద్దాలను అర్హులైన వారికి పంపిణీ చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

**-జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**


విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 7, ప్రభాతవార్త ః** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని,విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు.గురువారం వికారాబాద్ పట్టణంలోని సంగం లక్ష్మి బాయి ఉన్నత పాఠశాల ను జిల్లా అదనపు కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్‌చౌదరి లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లాస్ రూమ్‌లోకి వెళ్లి విద్యార్థులకు విద్యా బోధన ఎలా చెప్తున్నారని అని అడిగి తెలుసుకున్నారు. క్లాస్‌రూమ్‌లో విద్యార్థులతో ముచ్చటించారు. ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వంట గది, టై లెట్స్, బియ్యం నాణ్యత మె నూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. పరిశుభ్రమైన మంచినీటిని వాడాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## మాడ్గులకు రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు

**- జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి**


మాట్లాడుతూన్న ఆచారి

**మాడ్గుల, ఆగస్టు 7 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాడ్గుల అల్లుడు అయినప్పటికీ మాడ్గులకు చేసింది ఏమీ లేదని ఆచారి ఏదేవా చేశారు. గురువారం మాడ్గుల తాహసీల్దార్ కార్యాలయం ముందు పింఛన్ పెంపుపై నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 20 నెలలుగా ఒక్కరికైనా పింఛన్ ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. తమ వాడు ముఖ్యమంత్రి అవుతే తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అనుకున్నవారికి రేవంత్ రెడ్డి నిరాశ మిగిస్తున్నారని అన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తన ప్రాంతాన్ని ఎంతగానో అభివృద్ధి పరచుకున్నారని కానీ రేవంత్ రెడ్డికి సోయి లేకుండా పోయిందన్నారు. ఇటీవల ముగ్గురు మంత్రులు శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకున్నారన్నారు. ప్రొసీడింగ్‌లే తప్ప తట్టడు మట్టి ఎత్తిపోయే లేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి పింఛన్ దారుడు కి 40 వేలు భాకి పడిందన్నారు. కుర్చీ కోసం రేవంత్ రెడ్డి అబద్ధాలు ఆడారన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి తన మాటల్ని నిలబెట్టుకోవాలన్నారు. మాడ్గుల మండలంలో అత్యధికంగా గీత కార్మికులు ఉన్నప్పటికీ గత నాలుగు సంవత్సరాలుగా ఒక్క పింఛను కూడా మంజూరు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇండ్లు మంజూరు చేశారని అన్నారు. లేదంటే లక్ష రూపాయలు ఇచ్చిన వరకే ఇల్లు మంజూరు చేశారని అన్నారు.మోది ప్రభుత్వ డబ్బులతో ఇందిరమ్మ ఇల్లు ఎలా అవుతుందన్నారు. డబ్బులు ఏమో మోడీ ప్రభుత్వాన్ని ది డబ్బా కొట్టుకునేదేమో కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ప్రతి ఒక్కరికి బిసిమెంట్ బిల్లు లక్ష రూపాయలు ఇచ్చింది మోడీ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కాసుల వెంకటేష్ జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్ గౌడ్ గౌని మల్లేష్ గౌడ్ మండల అధ్యక్షులు పెద్దయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు మట్ట వెంకటేష్, సీనియర్ నాయకులు , సుదర్శన్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు ఏర్కలి కాటం గౌడ్, సిరగొని జంగయ్య,కడారి జంగయ్య యాదవ్, ఈర్లపల్లి మధు, ప్రధాన కార్యదర్శులు మెట్టు శ్రీనివాస్, మాదాసు వెంకటయ్య, కాగుల విష్ణు, ఈరమల్ల శ్రీను, దోనాదుల శ్రీనివాస్, ఉడుతల రమేష్ పాల్గొన్నారు.

## మొక్కలకు రాఖీలు కట్టి విన్నూత్న ప్రయత్నం


పాఠశాల ఆవరణలోఉన్న చెట్లకు రాఖీలు కడుతున్న విద్యార్థులు

**బొంరాస్‌పేట్, ఆగస్టు 7, ప్రభాతవార్త ః** మానవ మ నుగడకు చెట్లే ప్రాణాధార మని ఏర్పుమల్ల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే.వెంకట్ రెడ్డి అన్నాడు. అందుకు వాటి రక్షణకై వినూత్న కార్యక్రమాన్ని పాఠశాలలో చేపట్టాడు. రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా గురువారం పాఠశాల ఆవరణలో ఉన్న మొక్కలకు విద్యార్థులతో కలిసి పాఠశాల ఉపాద్యాయులచే ఆయన రాఖీలు కట్టించాడు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ హరిత హారం పై విద్యార్థులలో అవగాహన కల్పించేందుకు మొక్కలకు రాఖీలు కట్టడం వల్ల వాటిని తోబుట్టువుల వలె కాపాడాలనే ఆలోచన విద్యార్థులలో రేకెత్తించేందుకు రాఖీలు కట్టి వి నూత్న కార్యక్రమం చేపట్టినట్టు ఆయన తెలిపారు. ప్రాణ వాయు వు తోపాటు ఆహారంలోని ప్రతీదీ మొక్కలతోనే లభిస్తుందని చెట్లు లేకపోతే మానవ ముగడ లేదని పాఠశాల హెచ్ఎం విద్యార్థులకు అవగాహన కల్పించాడు. విచ్చలవిడిగా చెట్లు నరకడం వల్ల భూతాపం, అతివృష్టి, అనావృష్టి లాంటి ప్రకృతి ప్రకోపాలు ఏర్పడుతున్నాయని, విద్యార్థులకు తెలియజేశాడు.భవిష్యత్ తరాలకు చెట్ల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియ జేస్తూ వాటిని తొబుట్టులవలె కాపాడాలనే ఆలోచన విద్యార్థులలో రేకితిస్తూ మొక్కలకు రాఖీలు కట్టే వి నూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్టు హెచ్ఎం తెలిపారు.ఈ వి నూత్న కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సర్దారు,కిషన్,జ్యోతి, పాఠశాల పచ్చదనం-పరిశుభ్రత కమిటీ సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేయాలి

**ఘట్‌కేసర్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బూత్‌నెంబర్ 327లో బిజెపి 'మహాసంపర్క్ అభియాన్' కార్యక్రమం నిర్వహించారు. బూత్ అధ్యక్షులు మెరుగు నరసింహరెడ్డి ఆధ్వర్యంలో 'హర్‌హర్‌మోదీ ఘర్‌ఘర్ మోదీ' పేరుతో చేపట్టిన ఇంటిఇంటికి బిజెపి కార్యక్రమంలో మహిపాల్‌రెడ్డితో పాటు నాయకులు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. పలు కాలనీల్లో ప్రజల సమస్యలను తెలుసుకొని కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. ఉపాధ్యక్షులు పడిగెం వీరేశం, నాయకులు గడిల శశికాంత్‌రెడ్డి, కట్ట మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తక్కలపల్లిలో సిసి కెమేరాలు ప్రారంభం


తక్కలపల్లి గ్రామంలో ఏసిపి సీఐ ఎస్ఐ మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు

**యాచారం,ఆగస్టు 7, ప్రభాతవార్త :**
సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణ సులువుగా ఉంటుందని ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు అన్నారు. గురువారం యాచారం మండల పరిధిలోని తక్కలపల్లి గ్రామంలో ఎస్ హెచ్ ఆర్ పౌల్ట్రీ సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎసిపి రాజు, సిఐ నందీశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. సీసీ కెమెరాలు ఏర్పాటుతో గ్రామాలను నేరాలను నియం త్రించవచ్చని పేర్కొన్నారు. నేరాలు అదుపులో ఉంటాయని తేల్గ్గా దొంగతనాలను నివారించవచ్చని అన్నారు. పోలీసుల ప్రజల సమన్వయ సహకారంతోనే నేరాలు అదుపులోకి తీసుకోవచ్చని అన్నారు. యువత చదువుపై దృష్టి సారించి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పానీయాల నుండి యువతను దూరం చేసే విధంగా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు. రాబోవు రోజుల్లో వినాయక చవితి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై మధు,మాజీ సర్పంచ్ సంతోషా రమేష్, మాజీ ఉప సర్పంచ్ పగడాల శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ గడాల మాధవి మల్లేష్, కోరే జగదీష్ రావు, రామాచారి, దోర్నాల జనార్దన్ రావు, పడకంటి నితిన్, కృష్ణ, శంకరయ్య, ఎస్ ఆర్ హెచ్ ఆచరిస్ ప్రతినిధి సుమన్ రెడ్డి, బుచ్చయ్య, సంజీవ, తులసి, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పై తరుణ్ పాల్గొన్నారు.

## ఫ్యాక్టరీలలో ప్రమాదాల నివారణకు భద్రత వ్యవస్థలను మెరుగుపర్చాలి

**-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా**


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఫ్యాక్టరీల భద్రతపై అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా,పాల్గొన్న సంబంధిత అధికారుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 7, ప్రభాతవార్త**
ఫ్యాక్టరీలలో ప్రమాదాల నివారణకు భద్రత వ్యవస్థలను మెరుగుపర్చాలని, రసాయన,ఔషధ కర్మాగారాలలో భద్రతపై, హైరిస్క్ కేటగిరిల ఫ్యాక్టరీలను జిల్లా స్థాయి కమిటీలచే నిర్వహించే తనిఖీలపై అధికారులకు, యాజమాన్యాలకు అవగాహన అవసరమని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా స్పష్టం చేశారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఫ్యాక్టరీల భద్రత, తనిఖీల పై జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా అధ్యక్షతన అవగాహణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగ అదనపు కలెక్టర్ రాధికగుప్త మాట్లాడుతూ సిగాచి పరిశ్రమలలో భారీ పేలుడు, అగ్నిప్రమాదాల కారణంగా అధిక ప్రాణనష్టం సంభవించిందని అన్నారు. అయితే జిల్లాలో ప్రభుత్వం కర్మాగారాలు, పరిశ్రమలు, బాయిలర్లు, కార్మిక, కాలుష్య నియంత్రణబోర్డు, అగ్నిమాపకసేవల విభాగాలతో కూడిన జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి సెన్సిటైజేషన్ కార్యక్రమం కింద కర్మాగారాలను తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. మొదటి దశలోని రసాయన, ఫార్మా కర్మాగారాలను తదుపరి దశలో ఇతర ప్రమాదకర కర్మాగారాలను సందర్శించి తనిఖీలు నిర్వహించాలని ఆమె ఆదేశించారు. ప్రమాదాలను నివారించటానికి ప్రస్తుత భద్రతా వ్యవస్థలను మెరుగుపర్చాలని ఆమె యాజమాన్యాలను కోరారు. అంతే కాకుండ ఫ్యాక్టరీ నిర్వాహణతో సమన్వయంతో స్థానిక పారిశ్రామిక క్లస్టర్‌లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కమిటీని ఆమె ఆదేశించారు. అన్ని వర్గాల పరిశ్రమలకు సరిపోయే వివిధ భద్రతా మాడ్యూళ్లను అభివృద్ధి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా ఆదేశించారు. ఫ్యాక్టరీల డైరక్టర్ మోహన్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం భద్రతను అమలు చేయటంలో రాజీపడకుండా ఆదేశాలు జారీ చేసిందని, తనిఖీల సమయంలో యాజమాన్యాలకు ఎటువంటి బెదిరింపులు ఉండవని అన్నారు. భారీ నష్టాలను తగ్గించి, మానవ ప్రాణాలను కాపాడే చిన్న పెట్టుబడులతో అంతనిర్మాణ భద్రతా వ్యవస్థలను అభివృద్ధి చేయాలన్నారు. ఫ్యాక్టరీల భద్రతకు సంబంధించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. దీనిలో బాయిలర్స్ డైరక్టర్ శ్రీనివాస్‌రావు కూడ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్యాక్టరీల డిప్యూటీ ఛీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎం.మనోహర్‌రెడ్డి, సుమారు వందకు పైగా ఫ్యాక్టరీల యాజమాన్యాలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సు అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ లింగ్య నాయక్**


తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన రైతుతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్య నాయక్

**ధారూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త:** గ్రామాలలో నిర్వహించిన రెవె న్యూ సదస్సులలో వచ్చిన అర్జీల ు సత్వరమే పరిష్కరించాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ ఆదేశించారు. గురువారం ధారూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి రెవె న్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దరఖాస్తులలో ఆయా మాడ్యూల్స్ లో అన్ని అర్జీలు పరిష్కరించాలని, ఎన్ని పెండింగ్లో ఉన్నాయో ఎంతమందికి నోటీసు ఇచ్చారో క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయిన తదితర వివరాల ు అడిగి తెలుసుకున్నారు. భూభారత్ రెవె న్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి ఆన్లైన్లో నమోదు చేసినవి తక్షణమే డిస్పోస్ చేయాలని ఆదేశించారు . సక్సే షన్ ,పెండింగ్ కొటేషన్, పిఓపి, డిఎస్, లాంటి అన్ని పెండింగ్ దరఖాస్తుల ు పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరించాల్సి ందిగా సూచించారు. వచ్చిన దరఖాస్తుల ు తిరస్కరణకు స్పష్టమైన కారణాలతో రికార్డు చేయాలని చెప్పారు. ఆయనతోపాటు తహసిల్దార్ సాజిద బేగం, డిప్యూటీ తహసిల్దార్ విజయేందర్, ఆర్ ఐ స్వప్న, దేవేందర్, సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు రాఖీలు కట్టిన విద్యార్థినులు



ముందస్తు రాఖీ పండగను జరుపుకుంటున్న విద్యార్థులు

**సిర్గాపూర్, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని పిఎంశ్రీ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో గురువారం ముందస్తుగా రాఖీపౌర్ణమి వేడుకలను విద్యార్థులు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు విద్యార్థినులు రాఖీలుకట్టి పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండలవిద్యాధికారి, పాఠశాలప్రధానోపాధ్యాయులు నాగారం శ్రీనివాస్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు నిహారిక, నిర్మల, మహేందర్, మధుకర్‌రెడ్డి, లక్ష్మీ, శ్రీరామ్, నాగభూషణం, రాంచందర్, సచిన్, గురునాథ్, సంతోష్‌కుమార్, పిడి ఓంనాథ్, మారుతి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనగర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దండి

**-అధికారులకు కాలనీవాసులు వినతి**



సిఐకి వినతిపత్రం అందచేస్తున్న ఆదర్శనగర్‌కాలనీ వాసులు

**జహీరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీవాసులు నిత్యం పడుతున్నపాట్లు చెప్పనలవిగా ఉన్నాయని సమస్యల పరిష్కారానికి తగుచర్యలు తీసుకోవాలని కాలనీవాసులు గురూరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. గురువారం కాలనీవాసులు ఆర్‌డిఓ, మున్సిపల్ కమిషనర్, సిఐలకు వినతిపత్రాలు అందచేశారు. ఈసందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ పట్టణంలోని జాతీయరహదారి పక్కనగల సిద్ధిహోటల్ నుంచి బైపాస్‌రోడ్డు వరకు చోటుచేసుకున్న ఆక్రమణలు తొలగించాలని, రోడ్డుపైగల వివిధ చిరువ్యాపారాలను తొలగించేలా చూడాలని, కాలనీరోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, అందుకు నూతనరోడ్డు నిర్మాణానికి కృషిచేయాలని డిమాండ్ చేశారు. డ్రైనేజిపైప్‌లైన్‌ను సరిచేయాలని, పార్క్‌ను నవీకరించాలని, విద్యుత్‌దీపాలు బిగించాలని కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు పట్లోళ్ల వెంకట్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, పట్లోళ్ల గోపాల్, నవీన్‌కుమార్‌పాటిల్, హనుమాగౌడ్, విఠల్, మధులక్ష్మి, సుభాష్‌రావుపాటిల్, ఆంజనేయులు, దారం వెంకట్‌రెడ్డి, పసారి రమేష్, నర్సింహారెడ్డి, సూర్‌రెడ్డి పాల్గొన్నారు.

## గంజాయి సాగు చేస్తే జైలు తప్పదు



వంగ్దాల్‌లో వ్యవసాయ పంటలను పరిశీలిస్తున్న పోలీసులు

**సిర్గాపూర్, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
గంజాయి పంటను సాగు చేస్తే జైలు ఊసలు లెక్కబెట్టక తప్పదని ఎస్ఐ మహేష్ హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని వంగ్దాల్ గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పంటలను ఎస్సై మహేష్ తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ పంటల సాగులో అంతర్‌పంటలుగా గంజాయిని సాగు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి సాగు చేసినా, అమ్మినా, రవాణా చేసిన చర్యలు తప్పవని రైతులను హెచ్చరిస్తూ అవగాహన కల్పించారు.

## కేతకి ఆలయాన్ని దర్శించుకున్న జగదీష్

**ఝరాసంగం, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీదేవి సమేతంగా కొలువుండి దక్షిణకాశీగా పూజలందుకుంటున్న శ్రీకేతకిసంగమేశ్వరస్వామి ఆలయాన్ని బిసిసంక్షేమశాఖ డిడి జిల్లా అధికారి జగదీష్ గురువారం దర్శించుకున్నారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ఆలయానికిచేరుకున్న అధికారి జగదీష్ ఆలయ ఆవరణలోని అమృతగుండంలో పాదప్రక్షాళన చేసుకుని ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జగదీష్‌కు ఆశీర్వచనాలుచేసి తీర్థప్రసాదాలు అందచేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు దత్తు, రజక విద్యార్థిరంగం రాష్ట్రకార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**నారాయణఖేడ్, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ మండలంలోని నమిలిమేట్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ జమున ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల గురించి, అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. సూపర్వైజర్ జమున మాట్లాడుతూ అమ్మపాలు అమృతం వంటివని, బిడ్డ పుట్టినవెంటనే తల్లి ముర్రుపాలు గంటలోపే తాగించాలని దీనివలన బిడ్డల ఇమ్యూనిటీపవర్ పెరుగుతుందని ఆమె గర్భిణులకు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు వనిత, గీత, సంఘీభాయి ఎఎన్‌ఎం, ఆశావర్కర్లు గర్భిణీలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**సిర్గాపూర్, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
సైబర్ నేరాల పట్ల ప్రతి విద్యార్థి అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ మహేశ్ వివరించారు. గురువారం మండల పరిదిలోని నల్లవాగు గురుకుల పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్‌ల జోలికి పోవద్దన్నారు. సైబర్ వలలో చిక్కుకుని జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. యువత మత్తుపదార్థాల జోలికి పోవద్దని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతయ్య, పిడి రాజు, పీఈటి రాజేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెల్లాపూర్ మున్సిపాలిటీలో వనమహోత్సవం

**రామచంద్రాపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
తెల్లాపూర్ మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం వనమహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించి అధికారులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ అజయ్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ ఈఈ సత్యనారాయణ, ఏఈఈ మౌనిక, మేనేజర్ అఖిల్‌కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజగోపుర నిర్మాణానికి శంకుస్థాపన

**-తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద గోపురనిర్మాణం**
**-పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి**



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**గుమ్మడిదల ఆగస్టు 7, ప్రభాతవార్త:**
సంగారెడ్డిజిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి, వీరన్నగూడెం వార్డులో గల ప్రాచీన శ్రీవీరభద్రస్వామి దేవస్థానంలో 142 అడుగుల రాజగోపురనిర్మాణ కార్యక్రమానికి గురువారం రోజున శంకుస్థాపన ఘనంగా జరిగింది. కార్యక్రమానికి పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొని శంకుస్థాపనచేశారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన వేదపండితుల మంత్రోచ్చారణలనడుమ, కొబ్బరికాయకొట్టి, పూజలు నిర్వహించి గోపుర నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన ప్రతిక్షణాన్ని అంకిత భావంతో కృషి చేస్తున్న దేవస్థాన కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్‌రెడ్డి, గోపురనిర్మాణానికి కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అంకితభావంతో కృషిచేస్తున్నందుకు అభినందించారు. వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించి దైవస్థానం అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. పూర్వీకుల సంప్రదాయాన్ని తలచుకునేలా ఆలయ గోపుర నిర్మాణం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. భక్తుల నమ్మకాన్ని గౌరవిస్తూ ప్రభుత్వం ఎల్లప్పుడూ ఆలయ అభివృద్ధికి మద్దతుగా నిలుస్తుంది అని తెలిపారు. అంతే కాకుండా, ఆలయ పరిసరాల్లో అభివృద్ధి పనులు కొనసాగించడానికి చైతన్యవంతమైన ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమానికి కార్యనిర్వహణ అధికారి శశిధర్‌గుప్తా దేవస్థాన కమిటీ పాలకమండలి సభ్యులు, గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్ దశరథ్, మాజీ చైర్మన్‌లు సురభినాగేందర్‌గౌడ్, గటాటి భద్రప్ప, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గం ఆత్మకమిటి చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పుట్ట నర్సింగ్‌రావు, మాజీ జడ్పిటిసి సభ్యులు కుమార్ గౌడ్, ముఖ్యనాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలు ఘనంగా జరుపుకుందాం

**-కార్పొరేటర్ పుష్పనగేష్**



బోనాల ఉత్సవాలపై సూచనలు చేస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
ఈ నెల 10వ తారీఖున శ్రావణమాసాన్ని పురస్కరించుకుని రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలోని ఐదుగుళ్ల పోచమ్మతల్లి, 12వబ్లాక్‌లో కొలువున్న సోమ్మన్న, 4,5వ బ్లాక్‌లలో నిత్యపూజలందుకుంటున్న పోచమ్మ తల్లులకు బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని కార్పొరేటర్, జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ ఉత్సవ కమిటీ బాధ్యులకు సూచించారు. గురువారం ఆయా ఆలయాలను కార్పొరేటర్ సందర్శించి ఆలయాల్లో ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాలను శానిటేషన్ సిబ్బందితో పరిశుభ్రం చేసేలా చర్యలు తీసుకున్నారు. ఆలయాల పరిసరాల్లో కొనసాగుతున్న లైటింగ్ పనులను కార్పొరేటర్ పరిశీలించారు.

## సిఎంని కలిసిన కాంగ్రెస్ నాయకులు



సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ రాజిరెడ్డి

**కొల్చారం, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
తెలంగాణ బిసి సమాజానికి 44శాతం రిజర్వేషన్ కోసం పోరాడుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మద్దతు తెలుపుతూ నర్సాపూర్ కాంగ్రెస్‌పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో కొల్చారం మండల కాంగ్రెస్‌పార్టీ బిసి సంఘాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బిసి సమాజం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందన్నారు. ఈసందర్భంగా కొల్చారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మల్లేశంగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఎప్పుడు కూడా బిసిలకు అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈసందర్భంగా న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలవడం జరిగిందన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్‌కు నోచుకోని యెనగండ్ల

**కొల్చారం, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
కొల్చారం మండలం ఎనగండ్ల గ్రామం నేటి వరకు ఎస్సీ రిజర్వేషన్‌కు నోచకోలేదని దళిత యువరత్న అవార్డు గ్రహీత, గ్రామ మాజీ ఉపసర్పంచ్ సమలత బాబు ఆవేదన వ్యక్తంచేశారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి నేటివరకు తమ గ్రామ సర్పంచు పదవిని ఎస్సీలకు రిజర్వు చేయలేదన్నారు. గ్రామపంచాయతీ ఏర్పాటు అయినప్పటినుండి సర్పంచ్ గాని, ఎంపిటిసి స్థానానికి గాని రిజర్వేషన్ రాలేదన్నారు. ఈగ్రామంలో దళితులకు సర్పంచ్‌పదవి అందని ద్రాక్షగా మారిందన్నారు. దళితులు రాజకీయంగా ఎదగకుండా చూస్తున్నారన్నారు. ఇకనైనా యెనగండ్ల గ్రామాన్ని సర్పంచ్, ఎంపిటిసి స్థానాల్లో ఎస్సీలకు రిజర్వేసన్ కల్పించాలని కోరారు.

## శాంతి భద్రతలకు కృషి చేస్తా

**సిర్గాపూర్, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
మండలంలో శాంతి భద్రతలకు కృషి చేయడమే లక్ష్యంగా బాధ్యతలు నిర్వహిస్తానని ఎస్ఐ నారాయణ పేర్కొన్నారు. సిర్గాపూర్ పోలీసుఠాణా లో ఎస్ఐ-2గా నారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతం లో నారాయణ పోలీసు ఠాణాలో ఎఎస్ఐగా బాధ్యతలు నిర్వహించి ఎస్ఐగా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన నారాయణను పోలీసు ఠాణాకు అటాచ్ చేస్తూ ఎస్పి పరితోష్ పంకజ్ ఉత్తర్వులు జారీ చేయడంతో నారాయణ పోలీసు ఠాణాలో బాధ్యతలు స్వీకరించారు.

## బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి



లే కార్యదర్శికి వినతిపత్రం అందచేస్తున్న ఎఐటియుసి నాయకులు

**రామచంద్రాపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
రామచంద్రాపురంలోని ఈఎస్ఐ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి బకాయిపడ్డ 4నెలల వేతనాలను వెంటనే అందచేయాలని ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆసుపత్రి లేకార్యదర్శి సీలంకు గురువారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్బంగా ఎఐటియుసి సంగారెడ్డిజిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరాజం మాట్లాడుతూ ఆసుపత్రిలో పనిచేస్తున్న 150మంది సిబ్బందికి గత 4నెలలుగా వేతనాలు అందచేయడంలేదని, వేతనాలు అందకుంటే సిబ్బంది తమకుటుంబాలను ఎలా పోషిస్తారని, వేతనాలు అందక పస్తులుండాల్సి దుస్థితి దాపురించిందని ఆందోళన వ్యక్తంచేశారు. గతంలోనే వేతనాలు అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్, డిప్యూటీ లేబర్ కమిషనర్, ఆసుపత్రి సంయుక్త డైరెక్టర్, ప్రిన్సిపల్ సెక్రటరీలు వినతిపత్రాలు అందచేసినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. వేతనాలు అందక తమచిన్నారుల పాఠశాల ఫీజులను కట్టుకోలేక, ఇంటి అద్దెలు చెల్లించుకోలేక, నిత్యావసరవస్తువులు కొనలేక పడుతున్నపాట్లు చెప్పనలవిగా ఉన్నాయని విచారం వ్యక్తంచేశారు. కార్మికులకు వెంటనే వేతనాలు అందించాలని, బాధ్యులు స్పందించకుంటే నిరవధికసమ్మెకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మార్చి మాసంతోనే కాంట్రాక్ట్ సమయం ముగిసినా, ఆగస్టు నెల ముగియవస్తున్నా వేతనాలు చెల్లించకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. కార్మికులకు వేతనాలు అందించేందుకు బడ్జెట్ ఉన్నప్పటికి కంటిన్యూషన్ ఆర్డర్ ఇప్పించడంలో ఉన్నతాధికారులు విఫలం అవుతున్నారని, ఫలితంగా కార్మికులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్రకమిటీ సభ్యురాలు మంగమ్మ, తుపాకి సాయికుమార్, జిల్లాకోశాధికారి ఆంజనేయులు, జిల్లాకమిటీసభ్యురాలు హంసమ్మ, హెచ్ కవిత, పూర్ణ, పుష్ప, సుజాత, అమూల్య పాల్గొన్నారు.

## హరీష్‌రావుకు ఘనస్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు



మాజీమంత్రి హరీష్‌రావుకు ఘనస్వాగతం పలుకుతున్న దృశ్యం

**గుమ్మడిదల, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
మెదక్ రైతు మహాధర్నాకు బయలుదేరి వెళుతున్న మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావుకు మార్గం మధ్యలో గుమ్మడిదల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, సీనియర్‌నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో టోల్‌గేట్ సమీపాన ఘనస్వాగతం పలికారు. అనంతరం పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. వీరివెంట దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు. అనంతరం గుమ్మడిదల మండలనాయకులు వారితో పాటు మహాధర్నాకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో పటాన్‌చెరు బిఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శరెడ్డి, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, వేణు, రాజేష్, సంజీవరెడ్డి, సత్యనారాయణ, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్‌లో హెల్త్ క్యాంప్

**సిర్గాపూర్, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
మండలంలోని సుల్తానాబాద్ (నల్లవాగు) సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో గురువారం వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేశారు. పాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రతిభ, ఎంపిహెచ్ఈఓ చంద్రశేఖర్, ఎంఎల్‌హెచ్‌పి జె జైరామ్, ఎంపిహెచ్ఎ రామచందర్, పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేశంగౌడ్**

**మెదక్ టౌన్, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా ప్రతి ఇంటిపై త్రివర్ణపతాకం ఎగరవేయాలని మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ అధ్యక్షతన గురువారం బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ కార్యకర్తలుదేశ ప్రజలతో కలిసి తిరంగాయాత్ర, దేశభక్తిపూరిత కార్యక్రమాలను నిర్వహిస్తూ దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి దృఢమైన సంకల్పం, నిర్ణయాత్మక నాయకత్వానికి సాయుధ దళాల ధైర్యసాహసాలు, దేశప్రజల ఉమ్మడి ఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సిందూర్ గొప్ప విజయం సాధించిందని, గుర్తుచేశారు. మోదీ నాయకత్వంలో సుసంపన్న, బలమైన, ఆత్మనిర్బర్ భారత్‌కు ఇది నిదర్శనం, ప్రతిపౌరుడికీ గర్వకారణం అన్నారు. ఆపరేషన్ సిందూర్ అఖండవిజయం తర్వాత దేశవ్యాప్తంగా ప్రజలు జాతీయపతాకంతో దేశభక్తి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు శ్రీనివాస్, ఎంఎల్ఎన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు, పెద్ద రమేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు కాశీనాథ్, అసెంబ్లీ కన్వీనర్ మధుసూ దన్, జిల్లా నాయకులు ముక్క సుధాకర్, విజయ్ కుమార్, రాజేందర్, మల్లారెడ్డి, బాలరాజు, సిద్ధిరా ములు, ఆకుల ప్రభాకర్, కల్కి నాగరాజు, లోకేష్, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు సీనియర్ సిటిజన్ల చేయూత

**రామచంద్రాపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్‌నగర్‌లో మేఫేర్ 60 ప్లెస్ క్లబ్, మేఫేర్ అపార్ట్‌మెంట్స్, ఉస్మాన్‌నగర్ రోడ్డులో సీనియర్ సిటిజన్లు పర్యావరణపరిరక్షణకు తమవంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కాలనీల్లోని రోడ్లపై పారవేసిన ప్లాస్టిక్‌వస్తువులను ఏరవేసే కార్యక్రమాన్ని మాసంలో రెండు పర్యాయాలు (బుధవారం) నిర్వహించేందుకు జులై 23న శ్రీకారంచుట్టారు. 3వవిడతలోభాగంగా బుధవారం ఉదయం 9 గంటలకు రోడ్లపై ఉన్న ప్లాస్టిక్ వస్తువులను ఏరవేతతో పాటు రోడ్డుకు ఇరువైపుల నిర్వహిస్తున్న దుకాణాల నిర్వాహకులకు పర్యావరణ రక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజర్లు, విశ్రాంతి అధికారులు, ఔత్సాహకులు విజయ్‌పాల్‌రెడ్డి, సుబేదారు చిలకమర్తి కృష్ణమూర్తి, మేజరు పెరిచర్ల సూర్యనారాయణ రాజు, హద్య పరిశ్రమల, ఉద్యోగి పర్వతనేని కృష్ణమోహన్, డాక్టరు పిఎస్ రాజు, డిఆర్‌డిఓ, జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఇంజనీర్ మర్రి చంద్రశేఖర్‌రెడ్డి, సీనియర్ జిఎం పసుపులేటి కృష్ణరావు, వంక సూర్య శ్రీనివాసు, కట్టమంచి సుందరరామిరెడ్డి, ఖంఫం మాధవరెడ్డి, మద్దిపాటి రామకృష్ణ, మూలతిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన లయన్స్‌క్లబ్ సభ్యులు

**నారాయణఖేడ్, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణఖేడ్ వారి ఆధ్వర్యంలో నారాయణఖేడ్‌లోని ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించడం జరిగింది. అలాగే విద్యార్థులకు ఎనర్జీ డ్రింక్స్ పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణఖేడ్ అధ్యక్షులు సాయిసంగమేశ్వర్. జోన్‌చైర్మన్ రాజకుమార్, ట్రెజరర్ అబ్రార్ హైమద్, లయన్స్ క్లబ్ సభ్యులు పరమేశ్వర్, హెచ్‌ఎం, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవాలు



జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న చేనేత కార్మికులు

**సదాశివపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
సదాశివపేటలోని చేనేత సహకార సంఘ భవనం నందు అధ్యక్షులు చింత ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో చేనేత దినోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమానికి సదాశివపేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి చేనేత కార్మికుల గురించి మాట్లాడుతూ వారికి పింఛన్లు అరులైన వారికి మంజూరు చేయిస్తానని తెలిపారు. సంఘం ఉపాధ్యక్షులు గడిల గణేశం, మేనేజర్ చిలువరి వెంకటేశం, సభ్యులు గోనశంకర్, చిలువరి రచన, మునిపల్లి రమేష్, పోలా ప్రభు, అడ్డగట్ల, మనోహర్ శ్రీమార్కండేయ మందిరం చైర్మన్ చిలువరి రవికుమార్, జగదీష్, గుజ్జరీ ఆంజనేయులు, పద్మ, మాణిక్యం మధునాల నర్సింలు, భీమనపల్లి నర్సింలుచ కొంగరి ప్రభు, అమృతం స్వామి, గడీల ప్రభాకర్, రుమాల్ల కృష్ణ, ఎ.శంకర్, గుజ్జారి నర్సింలు, గంజి అంబదాసు, చీకటి అంబయ్య, కర్ణాటక, అమృతం, గంగారం, చంద్రమౌళి, రామచందర్, చేనేతకార్మికులు పాల్గొన్నారు. అనంతరం చేనేత కార్మికులకు సన్మానం చేయడం జరిగింది.

## జగద్గురువుల అనుష్ఠానంలో గరికపాటి ప్రవచనం



గరికపాటి దంపతులకు సన్మానం చేస్తున్న దృశ్యం

**సదాశివపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
సదాశివపేట పట్టణంలోని వీరశైవ సమాజం చౌకీమఠంలో ఆగస్టు 4 నుండి 8వ తేదీ వరకు నిర్వహించబడుతున్న కాశీ జగద్గురువుల శ్రావణమాస ధర్మప్రచార, అనుష్ఠాన, ప్రవచన కార్యక్రమంలో భాగంగా మూడవరోజు డాక్టర్ గరికపాటి బసవ నరసింహారావు ప్రవచనం గావించారు. గరికపాటి నరసింహారావు శ్రావణమాసంలో జగద్గురువుల సామూహిక ఇష్టలింగార్చన ప్రవచనకార్యక్రమంలో శివనామ మాహాత్మ్యము గురించి ధార్మిక ప్రవచనాన్ని అందజేశారు. ప్రవచనం అనంతరము జగద్గురువులు గరికపాటి నరసింహారావు దంపతులకు మంగళ ఆశీస్సులు అందజేశారు. జగద్గురువుల మంగళ ఆశీస్సుల అనంతరం సమాజసభ్యులు గరికపాటి నరసింహారావు దంపతులను పూలమాల శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో శివాచార్యులు గురు సిద్ధ మణికంఠశివాచార్య, జ్ఞానసిద్ధ ఓంకార్ శివాచార్య, అర్చకులు, సమాజం ప్రధానకార్యదర్శి పిల్లోడి విశ్వనాథం, గౌరవాధ్యక్షులు బోడగామ శ్రీశైలం, ఉపాధ్యాక్షులు కొవిరి విజయకుమార్, గంతల బస్వ రాజ్, సిహెచ్ రాములు, రేణుకాచార్య, మహిళామండలి సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో రక్షాబంధన్



పోలీసులకు రాఖీలు కడుతున్న దృశ్యం

**పాపన్నపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన పాపన్నపేటలో బిజెపి మహిళామోర్చా అధ్వర్యంలో గురువారం రక్షాబంధన్ కార్యక్రమంనిర్వహించారు. సైనికులకు ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ శుభాకాంక్షలు తెలువుతూ పోలీసులకు రాఖీలుకట్టారు. కార్యక్రమంలో జిల్లామహిళామోర్చాఅధ్యక్షురాలు మల్లిక, మండలశాఖ అధ్యక్షురాలు సున్నం పద్మ, నాయకులు దివ్య, వడ్ల శోభ, శైలజ, మహేశ్వరి, సరిత, రేణుక, భవాని, శోభ, శ్యామమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు బిజెపి

మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, గడప గడపకు బీజేపి నాయకులు పాదయాత్ర నిర్వహించారు. గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వమే నిధులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అప్పుటి బిఆర్ఎస్ నేటి కాంగ్రెస్ పంచాయతీలకు ఒరగబెట్టిందేమి లేదన్నారు. కార్యక్రమంలో జిల్లాశాఖఅధ్యక్షులు వాల్టాస్ మల్లేష్‌గౌడ్, మండల అధ్యక్షులు సంతోష్, కిసాన్‌మోర్చాఅధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, బిజెవైఎం ఉపాధ్యక్షులు శ్రీరాం, మండలనాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి..

**-ఎంఈఓ విఠల్..**

ఈ సందర్శనలో ఎంపిపిఎస్ గౌతాపూర్, ఎంపిపిఎస్ మల్లక్కచెరువు తండా పాఠశాలలు ముఖ్యంగా పేర్కొనదగినవిగా నిలిచాయి. ఈ పర్యటన సందర్భంగా 1 నుండి 5వ తరగతుల వరకు తరగతులలో శిక్షణా కార్యక్రమాలు, విద్యార్థుల పనితీరు, వర్క్బుక్లను పరిశీలించడం, పాఠ్య ప్రణాళికల అమలు వంటి అంశాలను గమనించడం జరిగింది. విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు (ఎఫ్ఎల్ఎన్) ఎంతో ప్రాధాన్యత కలిగినవని ఈసందర్భంగా బి.విఠల్ వివరించారు. ప్రాథమికస్థాయిలో పిల్లలలో గుణకారము, భాగహారము వంటి గణితానికి సంబంధించిన మౌలిక నైపుణ్యాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇది గౌరవనీయులైన జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి దృష్టికి అనుగుణంగా ఉండాలని స్పష్టంచేశారు. ఈసందర్శనలో సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు (హెచ్‌ఎంలతో) పాటు, సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ ప్రతినిధి ఆదిత్య కూడా పాల్గొన్నారు.

## సిసి కెమేరాలు ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు..

**దుద్యాల్, ఆగష్టు 7, ప్రభాతవార్త:** సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాల ు అరికట్టవచ్చు అని దుద్యాల్ ఎస్సై యాదగిరి అన్నారు. మండల పరిధి లోని ఆలెడ్ గ్రామంలో ఊట్పల్లి యాదయ్య అనే వ్యక్తి కమ్యూనిటీ కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఎస్సై యాద గిరి అతనిని అభినందిస్తూ.. ఒక సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని దుకాణము, ఇంటి యజమా నులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన దొంగతనాల ు నివారించవ చ్చున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పోలీసు అధికారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మునీరాబాద్ గ్రామ సమస్యలను పరిష్కరించాలి



మునీరాబాద్ వార్డు కార్యాలయంలో నిర్వహించిన సమావేశం

**మేడ్చల్, ఆగస్టు 7. ప్రభాతవార్త :** గతంలో ఉత్తమ గ్రామంగా వెలు గొందిన మునీరాబాద్ గ్రామం మున్సిపాలిటీలో విలీనమైన అనంతరం అపరిశుభ్రత, అధికారుల పర్యవేక్షణ లోపంతో ఉత్తిత్తి గ్రామంగా మారిందని, పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ సమస్యల పరిష్కారంలో అధికారులకు లేదని మునీరాబాద్ గ్రామ మాజీ సర్పంచులు గణేష్ నేత చిట్టిమిల్ల, కైరంకొండ గణేష్ నేత, గూడూరు శ్రీనాథ్ రెడ్డి లు అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మునీరాబాద్ గ్రామంలోని వార్డ్ కార్యాలయంలో వార్డ్ అధికారి అశ్వంత్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ గ్రా మంలో గత సంవత్సర కాలంగా అపరిష్కృతంగా ఉన్న వైకుంఠ దా మం చుట్టూ పెన్సింగ్ వెయ్యాలని, డంపింగ్ యార్డ్‌ను వినియోగంలోకి తేవాలని, నర్సరీని,పార్క్‌ను రీ ఓపెన్ చేయాలని, క్రీడా ప్రాంగనంలోని పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించి విద్యార్థులు, క్రీడాకా రులు ఉపయిగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మెయిన్ రోడ్డును ప్రతిరోజూ, అంతర్గత రోడ్లను వారానికి ఒక సారైనా శుభ్రం చేయాలని కోరారు. వీది లైట్లు వేయాలని, చెత్త సేకరణ వాహనం ఇంటింటికి వచ్చేలా చూడాలన్నారు. సమావేశానంతరం గ్రామ సమస్య లను లిఖిత పూర్వకంగా వార్డ్ అధికారికి అందచేశారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బలరాం రెడ్డి, మాజీ వార్డ్ స భ్యులు ఏనుగు నాగరాజు రెడ్డి, కుతాడి నరేందర్లు,గ్రామస్థులు బాలరా జు, సురేష్, బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, వీరేష్, నాగరాజు, నరేష్, యాద గిరి, మాధవరెడ్డి, వెంకటేష్, శేఖర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విరాళాలు సేకరించిన సిఐటియు నాయకులు



మెడిసిటి ఆస్పత్రిలో విరాళాలు సేకరిస్తున్న సిఐటియు నాయకులు

**మేడ్చల్, ఆగస్టు 7. ప్రభాతవార్త :** అఖిలభారత కమిటీ పిలుపుమేరకు గురువారం మెడిసిటీ సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో డాక్టర్స్ మరియు కార్మికుల దగ్గర నుండి క్యూబా సంఘీభావ విరాళాల నిధిని సేకరించారు. ఈ సందర్భంగా సిఐటియు మేడ్చల్ మండల నాయకుడు నరేష్ మాట్లాడుతూ క్యూబా దేశాన్ని అమెరికా అనేక రకాలుగా అణచి వేయాలని ప్రయత్నం చేస్తుందని ఆ ప్రయత్నాలను తిప్పి కొట్టడం కోసం క్యూబాకు అందరూ మద్దతు తెలపాలని కోరారు, కరోనా కాలం లో క్యూబా తన డాక్టర్లను ప్రపంచంలోని ఇతర దేశాలకు పంపించి వైద్య సేవలు అందించిందని, క్యూబా అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన దేశం ప్రపంచంలో మొదటిసారి సోషలిస్టు దేశంగా ప్రకటించుకున్న టువంటి మొట్టమొదటి దేశం క్యూబా అని, అలాంటి దేశాన్ని నాశనం చేయడం కోసం అమెరికా పావులు కదపడం అనేది దారుణమని అన్నా రు. క్యూబాకు సంఘీభావంగా 3600/ రూపాయలను డాక్టర్లు ఎంప్లా యిస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మెడిసిటీ ఎం ప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి దేవేందర్ నాయకులు నర్సింగ్ రావు, నర్సింహా, వెంకటేష్, రమేష్, కృష్ణ, సుధాకర్ మరియు కార్మికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఫ్ దుకాణాన్ని మూసివేయాలి

### గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్‌కు వినతి



గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ స్వామికిఉవినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

**మేడ్చల్, ఆగస్టు 7. ప్రభాతవార్త :** గోమాంసాని విక్రాయిస్తున్న బిస్మిల్లా బీఫ్ దుకాణాని వెంటనే ముసివేయాలని భాజపా గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు కావేరి శ్రీధర్ ముదిరాజ్‌డిమాండ్ చేస్తూ గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ వినతి పత్రం అందజే శారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, హిందువులు అత్యంత పవిత్రంగా కొలిచే గోమాత (అవును) మాంసని విక్రయించడం వలన హిందువుల మనుభావాలు దెబ్బతింనడమే కాకుండా, స్థానికంగా ఉన్న మాంసహర హోటల్ కూడా కల్తీ అయ్యే అవకాశాలు ఉన్నాయని వినతి లో పేర్కొన్నాడు. వెంటనే బిస్మిల్లా బిప్ షాప్ ని మూసివేయాలని అయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీజేపీ ప్రధా న కార్యదర్శి చింతలపూడి రామారావు, బీజేపీ నాయకులు అరుణ్, శాంతాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్

**షాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ప్రేమానురాగాలకు ప్ర తీక రక్షా బంధన్ అని షాబాద్ ఇన్ స్పెక్టర్ కాంతారెడ్డి, ఎంపీడీ వో అపర్ణలు అన్నారు . గురువారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ షాబాద్ శాఖ



మాట్లాడుతున్న షాబాద్ ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి.

ఆధ్వర్యంలో మాంటోస్సరి పాఠశాలలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులలో సోద ర సోదరీమణుల భావం, కులమత భేదం లేకుండా విద్యార్థుల్లో ఐక్యత భావం ఏర్పడేలా రక్షాబంధన్ చేస్తుందన్నారు. సమాజం మనమంతా ఒకటే కుటుంబం అనే భావం పెంపొందించడానికి మన సంస్కృతి తెలి యజేయడానికై విద్యార్థిని విద్యార్థులకు రక్షాబంధన్ పండుగ యొక్క విశిష్టతను తెలియజేసి ఈ రక్షా బంధన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్, విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ శ్రీకాంత్, నగర అధ్యక్షులు యాదయ్య. నగర కార్యదర్శి మధు కిరణ్, కరుణాకర్, విష్ణు, సురేష్, కార్తీ సాయి చరణ్. నరసింహ, సాయి తేజ, మనోహర్, వంశీ, అజ య్, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది అవినీతితో ప్రజలకు నష్టం

**-ఎల్ఆర్ఎస్, ఇంటినంబర్ల జారీ పెండింగ్**
**-కమిషనర్ మేల్కొనకుంటే సిబ్బందితో చేటు**
**- ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులదే హవా: యాదగిరియాదవ్**

**ఘట్‌కేసర్, ఆగష్టు 7, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాయలంలో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఇష్టానుసారంగా ప్రవర్తిస్తూ అవినీతికి పాల్పడుతున్నారని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆరోపించారు. ఘట్‌కేసర్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులు ప్రక్రియ, ఇంటినంబర్ల కేటాయింపు విషయాల్లో సిబ్బం ది ముడుపులు పుచ్చుకొని పనులు చేస్తున్నారని డబ్బులు ఇవ్వలేనివారి ఫైల్స్ పెండింగ్‌లో పెడుతున్నారని విమర్శించారు. శివారెడ్డిగూడ మారుతీనగర్‌లో ఇంటినెంబర్ 9-169/4/3 ని యాజమాని అశోక్‌రెడ్డి కూల్చివేసి 2 సంవత్స రాలు అవుతుందని ఇంటిపన్ను వేయకుండా అధికారులకు ధరఖాస్తు చేసుకోగా కమిషనర్ సాబేర్‌ఆలీ 2023 జనవరి 1న ఎల్ఆర్‌నెం: ఎంసీజీ/ఎ1/7/2023 ద్వారా ధృవపత్రం జారీ చేశారని తెలిపారు. కూల్చివేసిన ఇంటికి ఇప్పటి వరకు ఇంటి పన్ను వసూలు చేస్తూనే ఉన్నారని తెలిపారు. అశోక్‌రెడ్డి సోదరుడు శ్రీకాం త్‌రెడ్డి కూడా ఇళ్లు కూల్చివేయగా పన్ను వేకూడదని ధరఖాస్తు చేసి ఏడాది గడు స్తున్నా అధికారులు ధృవపత్రం జారీ చేయకుండా పన్నులు వసూలు చేస్తున్నా రని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు లంఛాలకు అలవాటు పడి వివిధ పనులకు డబ్బులు వసూలు చేస్తున్నారని గతంలో మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది కోట్లాది రుపాయల కుంభకోశాలు చేశారని, ప్రస్తుత కమిషనర్ రాజేశ్ మెల్కొని జాగ్రత్త వహించకుంటే అవినీతితో నష్టం జరుగుతుందని హితవు పలికారు. నకిలీ రశీదులు, ఫోర్జరీ డాక్యుమెంట్లతో అనుమతులు, బతికున్న మహిళకు మరణధృవీకరణ పత్రం జారీ, ఇంటి పన్నుల వసూలు డబ్బులు సొంతానికి వాడుకోవడం, షెడ్డు నిర్మాణంకు ముడుపులు పుచ్చుకొని ప్రజాధనం దుర్వినియోగం చేసిన వ్యవహారాల్లో బిల్‌కలెక్టర్లను గతంలో కలెక్టర్ ఉద్యోగం ఉంచి తొలగించగా కోర్టును ఆశ్రయించి తిరిగి కొనసాగుతున్నారని పేర్కొన్నారు. దశాబ్ద కాలంలో గ్రామపంచాయతీలో, ప్రస్తుతం మున్సిపల్ కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పలు అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఇంటినెంబర్ల కేటాయింపు కోసం వందలాది మంది ధరఖాస్తు చేసుకోగా పెండింగ్‌లో ఉన్నాయని, ఎల్ఆర్ఎస్ ఎల్2, ఎల్3 పూర్తియిన వాటిని కూడా పెండింగ్‌లో పెట్టి బ్రోకర్ల ద్వారా అధికారులు, సిబ్బం ది డబ్బులు ఆశిస్తున్నారని ఆరోపించారు. కమిషనర్ రాజేశ్ ఆదేశాలను ఖాతరు చేసే స్థితిలో సిబ్బంది లేరని మున్సిపల్‌లో పరిపాలన గాడితప్పుతుందని ఆయన విస్మయం వ్యక్తం చేశారు. మున్సిపల్‌లో ఉన్నతస్థాయి అధికారులు, కమిషనర్ అజమాయిషీ లేక పోవడంతో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది అవినీతికి అడ్డూఅదుపు లేకుండా పోతుందని ప్రజలకు ఉచిత సేవలు అందించాల్సిన సిబ్బంది ప్రతి పనికి డబ్బులు వసూలు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారని మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్ ఆరోపించారు.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా బిజెపి అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్

**మేడ్చల్, ఆగస్టు 7. ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై కార్యశాల కార్యక్ర మాన్ని గురువారం మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ నివాసంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమాలను ఆగస్టు 8వ తేదీ నుండి నిర్వహించాలని కోరారు. రాఖీ పండుగ సందర్భంగా పోలీసులు, ఆర్మీ వారికి రాఖీలు కట్టాలని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులకు నివాళులర్పించాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో అమరవీరుల కుటుం బాలు ఉంటే వారి ఇంటికి వెళ్లి, వారిని సన్మానించాలని, ఆపరేషన్ సిందూర్ గురించి ప్రజలకు వివరించాలని కోరారు. ఆగస్టు 14న జాతీయ నాయకుల విగ్ర హాలను శుభ్రం చేసి, పూలమాలలు వేసి, దీపాలు వెలిగించాలని, అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఆగస్టు 15న ప్రతి ఇంటిపైనా జాతీయ



మేడ్చల్ మండల పరిధి పూడూర్‌లోని ఎంపీ ఈటల రాజేందర్ నివాసంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న బీజేపీ నేతలు

జెండాను ఎగురవేసి తద్వారా దేశభక్తిని పెంపొందించాలని బుద్ధి శ్రీనివాస్ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అమర మోహన్ రెడ్డి, హర్ ఘర్ తిరంగా యాత్ర కన్వీనర్ సంపత్, కోకన్వీనర్లు రాగం అర్జున్, లక్ష్మీ వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు బిక్కు నాయక్, శోభా రెడ్డి, చంద్రారెడ్డి, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజా హరినాథ్, వివిధ మండల మరియు మున్సిపాలిటీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ఇర్విన్ పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఏర్పాటుకు కృషి చేస్తాం

**-రాష్ట్ర విద్యా కమిషన్ మెంబర్ చారకొండ వెంకటేష్**
**- ఇర్విన్ విద్యార్థులకు విద్యా కమిషన్ మెంబర్, డిఈఓ ప్రశంస**

**మాడ్గుల, ఆగస్టు 7, ప్రభాతవార్త:-**
మాడుగుల మండలంలో ఇర్విన్ ప్రభుత్వ పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా గుర్తించడానికి అన్ని అర్హతలు ఉన్నాయని పాఠశాలను కేజీ నుంచి ఇంటర్ వరకు ఉన్నతీకరించడానికి విద్యా కమిషన్ కు నివేదిస్తామని తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు చారగొండ వెంకటేష్ అన్నారు. మండలంలోని ఇర్విన్ ప్రభు త్వ పాఠశాలలో 2025 విద్యా సంవత్సరానికి త్రిబుల్ ఐటీ బాసరకు 10మంది విద్యార్థులు, కేంద్రీయ ఉపకార వేతనాలకు 20 మంది విద్యార్థులు ఎంపిక కావడం పట్ల పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం లందం పర్వతాలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభినందన సభకు విద్యా కమిషన్ నెంబర్, డిఇఓ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ విజయవంతంగా ముందుకు సాగుతున్నాయని వచ్చే విద్యా సంవత్సరం నాటికి మాడుగుల మండలంలో ఇర్విన్ ప్రభుత్వ పాఠ శాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా గుర్తించడానికి అన్ని అర్హతలు ఉన్నాయని పాఠశాలను కేజీ నుంచి ఇంటర్ వరకు ఉన్నతీకరించడానికి విద్యా కమిషన్ కు నివేదిస్తామని తెలిపారు. . ఒక్క ఇర్విన్ పాఠశాల నుంచే పదిమంది విద్యార్థులు





మాట్లాడుతున్న కమిషన్ సభ్యులు చారగొండ వెంకటేశ్

త్రిబుల్ ఐటీ బాసరకు ఎంపిక కావడం ప్రశంసనీయమని అలాగే కేంద్రీయ ఉప కార వేతనం పరీక్షలో 19 మంది ఎంపిక కావడం చాలా గొప్ప విషయం అని తెలియజేస్తూ అకాడమిక్ ఇయర్ మొత్తం పాఠశాల విద్యార్థులు పాల్గొన్న టాలెం ట్ టెస్టులు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి పోటీ పరీక్షల్లో ఇర్విన్ విద్యార్థులు తనదైన సత్త చాటుతున్నారని కొనియాడారు.పాఠశాల ప్రారంభం నుండే ప్రణాళికతో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్న తీరును ఆయన అభినందించారు.

## ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తిచేయాలి

### సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

**చిన్నకోడూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త :** మండలపరిధిలోని రామంచ. చిన్నకోడూరు గ్రామాలలో సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్ర వాల్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా చిన్నకోడూరులోని పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీచేసి రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరి శీలించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఇళ్లు లేని పేదలకు మంజూరు చేసి నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంది రమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలన్నారు.కార్యక్రమంలో ఎంపిడివో జనార్దన్,ఎంపిఓ సోమిరెడ్డి, వైద్యాధికారి ఐశ్వర్య, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, వైద్య సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### జనగామ డిసిసి అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి

**కొమురవెల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్య మని జనగామ డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తపాస్‌పల్లి రిజర్వాయర్‌లోని నీటిని పార్టీ శ్రేణులతో కలిసి గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి పేదల అభ్యున్నతి కృషి చేస్తున్నా రని అన్నారు. తపాస్‌పల్లి అత్యంత ఎత్తు ప్రాంతంలో ఉందని కరువుతో అల్లాడుతున్న ఈ ప్రాంతానికి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రిజర్వాయర్ నిర్మించడం జరిగిందన్నారు. రైతులకు సాగునీ రు అందించి పంటలు ఎండిపోకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బిఆర్ఎస్ సర్కారు హయాం లో రాష్ట్ర సంపదను పూర్తిగా దోచుకుతిన్నారని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. కార్యక్రమంలో చేర్యాల, దూళ్‌మిట్ట, నర్మెట, బచ్చన్నపేట,కొమురవెల్లి మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### నాటిన ప్రతి మొక్కను రక్షించాలి : ఎక్సైజ్ సిఐ గాయత్రి

**మిరుదొడ్డి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** వన మహోత్సవ కార్యక్రమంలో భాగం గా గురువారం ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో మిరుదొడ్డిలో వెయ్యి ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ గాయత్రి మాట్లాడుతూ వన మహోత్స వంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మొక్కలు నాటి సంరక్షించా లన్నారు. ఈత మొక్కలు పెరిగి పెద్దగా ఎదిగిన తర్వాత గీత కార్మికుల ఆర్థిక అభివృద్ధికి ఎంతో తోడ్పత యన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ జహీ రుద్దీన్, కానిస్టేబుళ్లు కృష్ణగౌడ్, దేవరాజు, ముజిబుద్దీంన్, గౌడ సంఘం అధ్యక్షులు, సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల రక్షణకే 'కమ్యూనిటీ కాంటాక్ట్' : ఎసిపి

**కొమురవెల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** ప్రజలకు రక్షణ, సెన్సాఫ్ సెక్యూరిటీ భద్రతాభావం కలిగించడానికే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని హుస్నాబాద్ ఎసిపి సదానందం అన్నారు. మండల కేంద్రంలో గురువారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వివిధ షాపుల యజమానులతో మాట్లాడి రక్షణ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి మాట్లాడారు. ప్రజలను నేరు గా కలిసి వారి సమస్యలను తెలుసుకోవడానికి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం(కార్డెన్ అండ్ సెర్చ్) ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దేవాల యం ఆవరణలోఉన్న గదుల యజమానులు అన్ని తెలుసుకున్న తర్వాతే రూమ్స్ కిరాయికి ఇవ్వలన్నారు. అనుమానాస్పదంగా ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కిరాయికి ఇచ్చే సమయంలో ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకోవాలన్నారు. డ్రగ్స్, గంజాయి లాంటి ఇతర మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 లేదా డయల్ 100 కాల్ చేసి వివరాలు అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ నూతన చట్టాలపై అవగాహన పెంచు కోవాలన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి పేపర్లు లేని 21 మోటారు సైకిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మోటార్ సైకిళ్లకు సంబం ధించిన కాగితాలను చూపించి తీసుకొని వెళ్లాలన్నారు. ప్రతి వాహనదా రుడు లైసెన్స్, ఆర్‌సి, బీమా కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో చేర్యాల సిఐ శ్రీను, కొమురవెల్లి, మద్దూరు ఎస్ఐలు రాజు,షేక్ మహబూబ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**శివ్వంపేట, ఆగస్టు 7(ప్రభాతవార్త) :** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... శివ్వంపేట గ్రామానికి చెందిన కొడకాంచి బాలమణి, శివ్వంపేట నుండి కుమారుడు కారు నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన డ్రైవర్ ఆంజనేయులు నర్సాపూర్‌కు వెళుతుండగా చా కరిమెట్ల సమీపంలో మూలమలుపువద్ద ప్రమాదవశాత్తు కారు చెట్టుకు ఢీకొట్ట డంతో కారులో ఉన్న బాలమణి, డ్రైవర్ ఆంజనేయులు ఘటన స్థలంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరు కొని మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వివాహిత అదృశ్యం

**జహీరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** వివాహిత అదృశ్యమైన సంఘ టన జహీరాబాద్ పట్టణంలో ఈనెల 4వ తేదీన చోటుచేసుకుంది. రూరల్ ఎస్ఐ కాశీనాథ్ కథనం ప్రకారం... పట్టణానికి చెందిన జంబుల బక్కమ్మ (49) ఈ నెల 4వ తేదీ రాత్రి భోజనం చేసి నిద్రకు ఉపక్రమించింద న్నారు.ఉదయం చూసేసరికి బక్కమ్మ ఇంట్లో కనిపించలేదు. బంధువులు, సన్నిహితుల వద్ద బక్కమ్మ ఆచూకి కోసం యత్నించినా ప్రయోజనం లేకపోయింది. దీంతో గురువారం బక్కమ్మ కుమారుడు జంబుల వంశీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలి పారు. అదృశ్యమైన మహిళ కనిపిస్తే జహీరాబాద్ రూరల్ పోలీసు ఠాణా (8712661847, ఎస్ఐ 8712 656764, సిఐ 8712656731)లకు సమాచారం అందించాలని ఎస్ఐ కాశీనాథ్ వివరించారు.

## రెండు కిలోల ఎండుగంజాయి పట్టివేత

**వట్‌పల్లి, ఆగస్టు 7(ప్రభాతవార్త):** మెదక్ ఎనఫోర్స్‌మెంట్ డివిజన్ సంగారె డ్డి అసిస్టెంట్ కమిషనర్ అధ్వర్యంలో గురువారం వట్‌పల్లి చౌరస్తా నుండి గొర్రెకల్ వెళ్లె దారిలో వాహనాల తనిఖీ చేస్తుండగా రెండు కిలోల ఎండు గంజాయి పట్టుకున్నారు.వట్‌పల్లి మండలం మంచిర్యాల తాండకు చెందిన జైపాల్‌కు చెందిన బజాజ్ పల్సర్ ద్విచక్ర వాహనంలో రెండు కిలోల ఎండు గంజాయి లభ్యమైంది.అతని వద్ద నుంచి రూ.1లక్ష 70వేల విలువైన వస్తువు లు,ఒక మొబైల్ ఫోన్,ద్విచక్ర వాహనం,స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ సిఐ గాంధీ నాయక్ తెలిపారు.నిందితుడు సంగా రెడ్డి జిల్లా నాగల్‌గిద్ద గ్రామంలో గంజాయి కొని వట్‌పల్లి మడలంలోని పరిసర ప్రాంతాలలో అధిక ధరకు అ మ్ముతూ లాభాలు గడిస్తున్నట్టు తెలిపారు.కేసుకు సంబ:దించిన దస్తావేజులు, స్వాధీనం చేసుకున్న వస్తువులను అందోల్ ఎక్సైజ్ స్టేషన్‌లో అందజేస్తామన్నా రు. ఈ దాడిలో ఎక్సైజ్ ఎస్సై యాదయ్య, హెడ్ కిస్టేబుల్ అలీం, కానిస్టేబు ళ్లు అనిల్, మల్కయ్య, రామారావు, ఉమా, మెజామలీలు పాల్గొన్నారు.

### అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు : ఎస్ఐ

**చిన్నకోడూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త:** మండలపరిధిలోని రాముని పట్ల గ్రామంలోని రాజీవ్ రహదారిపై గురువారం తెల్లవారు జామున వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీలను పట్టుకున్నట్లు ఎస్ఐ సైఫ్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే సహించేది లేదన్నారు. టిఎస్‌యుబి026489 నంబరు గల లారీలో గుల్లు సాయితేజ అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు వివరించారు.

## ఇసుక డంప్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు

**చిన్నకోడూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అనంత సాగర్ గ్రామ శివారు టీ టైం వెనక అక్రమంగా డంప్ చేసిన ఇసుకను సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు, చిన్నకోడూరు పోలీసులు గురువారం దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. చెరుకు కనకయ్య, తోటపల్లి స్వామి, తోటపల్లి రాజులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంప్ చేసి ఎక్కువ ధరకు అమ్మడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా 100 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్తు





చైర్మన్ నరేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న అధ్యాపకులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 7, ప్రభాతవార్త:**
విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటించి శ్రద్ధగా చదువుకుంటే జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధిస్తారని అల్ఫోర్స్ గ్రూపు విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్ కేపాల్‌లోని ఎస్ఎస్ఎన్ఆర్ ఫక్షన్‌హాలులో గురువారం అల్ఫోర్స్ ఐఐటి-నీట్ అకాడమీ ఫ్రెషర్స్ డే న్యూఫిస్టా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక, నృత్య ప్రదర్శ నలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అధ్యాపకులు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ న్యూఫిస్టా జరిపారు. అల్ఫోర్జ్ గ్రూపు సంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి తమ విద్యాసంస్థలలో అందిస్తున్న సదుపాయాలు, నాణ్యా మైన విద్యాభోధనపై ప్రసంగించారు. ఇంటర్ విద్యతో ఐఐటీ, నీట్ జాతీయ స్థాయి ప్రవేశపరీక్షలకు విద్యార్థులను తీర్చి దిద్దడం కోసం అధ్యాపకులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈసందర్బంగా ప్రిన్సిపాల్ థాకూర్ కిషన్‌తో పాటు అధ్యాపకులు చైర్మన్ నరేందర్‌రెడ్డిని శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చైర్మన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## ఘట్‌కేసర్‌లో రామచందర్‌రావుకు ఘనస్వాగతం



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావుకు స్వాగతం పలుకుతున్న నాయకులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 7, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్‌లో గురువారం బిజెపి రాష్ట్రశాఖ అధ్యక్షులు ఎన్.రామచందర్ రావుకు బిజెపి నాయకులు ఘనస్వాగతం పలికారు. యాదాద్రిభువనగిరి, జనగాం జిల్లాల పర్యటనకు వెళ్తున్న రామచందర్‌రావుకు ఘట్‌కేసర్ మున్సి పల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు బైపాస్ రహదారి చౌరస్తా వద్ద స్వాగతం పలికారు. ఈసందర్బంగా ఆయనతో నాయకులు పర్యటనపై మాట్లాడి శాలువా కప్పి సన్మానించారు. ఈకార్యక్ర మంలో బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, మాజీ మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి, గుండ్ల బాల్‌రాజ్, మున్సిపల్ ఉపాధ్యక్షులు గుండ్ల రామతీర్థ, ప్రధాన కార్యదర్శి చెల్లక శ్రీధర్, మంగు రాధిక, కోశాధికారి నరేశ్, సహకోశాధికారి పవన్‌సింగ్, బిజెవైఎం అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మాయ నరేశ్, నాయకులు గొంగళ్ల బాలేష్, చుక్కల రవిశంకర్, మంగు శ్రీనివాస్‌రావు, దేశం అభిమన్యుగౌడ్, లంబ పవన్, బూత్ అధ్యక్షురాలు మమతశర్మ, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థులకు సేవలు



క్యాఫిటేరియాను ప్రారంభిస్తున్న చైర్మన్-మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి

**ఘట్‌కేసర్, ఆగష్టు 7, ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషక ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం అందించడమే తమ లక్ష్యమని కేపీఆర్ఈఎస్ చైర్మన్-మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘనాపూర్‌లోని కేపీఆర్ఐటీ క్యాంపస్‌లో విద్యార్థుల కు ఉత్తమ ఆహార వసతులను అందించేందుకు ఆధునిక హంగులతో ఏర్పా టు చేసిన నూతన క్యాఫిటేరియాను గురువారం ఆయన ప్రారంభించారు. విద్యార్థులు, అధ్యాపకులు ఆరోగ్యవంతమైన, శుభ్రమైన ఆహారాన్ని ఇక్కడ పొందేందుకు క్యాంటీన్ దోహదపడుతుందని ఆయన తెలిపారు. విద్యార్థుల కు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యావ్యవస్థతో పాటు నాణ్యమైన ఆహారం అందించి ఆరోగ్యకరమైన వాతావరణం కల్పిస్తున్నామని పేర్కొన్నా రు. ఈకార్యక్రమంలో వైస్‌చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, కార్యదర్శి కొమ్మూరి రాకేశ్‌రెడ్డి, స్ట్రాటజీ డైరక్టర్ కొమ్మూరి దివ్య, కేపీఆర్ఈఎస్ డైరక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ బి.సుధీర్ ప్రేమ్‌కుమార్, జివికె.రెడ్డి, పలు విభాగాధి పతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాలల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధికి కృషి

### -ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ,కార్పొరేటర్ అర్చన జయప్రకాష్





**అత్తాపూర్ ఆగస్టు7,ప్రభాతవార్త :**
రాజేంద్రనగర్ డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ,కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ లు పేర్కొన్నారు. గురువారం రాజేంద్రనగర్ డివిజన్‌లో రూ. 78లక్షల అంచనా వ్యయంతో వివిధ అభివృద్ధి పనులకు కార్పొరేటర్ అర్చన జయప్రకాష్‌తో కలిసి ఎమ్మె ల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు.బుద్వేల్ వివిధ వార్డులలో 59.30 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, మరియు ప్యాచ్ వర్క్స్ మరియు బుద్వేల్ చింతల్ బస్తి లోని రూ. 18 లక్షల అంచనా వ్యయంతో నిర్మిచానున్న డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.... రాజేంద్ర నగర్ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు.అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా ఆనంద్

**నారాయణఖేడ్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** సంగారెడ్డి జిల్లా నాల్గవ మహాసభ ఆగస్టు 2,3వ తేదీల్లో నారాయణఖేడ్ పట్టణంలో నిర్వహించిన జిల్లా మహాసభలో రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీ సభ్యులు ఎన్ ఆనంద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లా డుతూ రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలి పారు. నాకు ఇచ్చిన ఈ పదవి బాధ్యతను పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల వర్గాల కోసం కార్మికుల కోసం విద్యార్థి యువకుల కోసం పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తూ పార్టీని మరింత బలపరిచే విధంగా నిరంతరం కృషి చేస్తామన్నారు.

## రైతుల అందరికి అందుబాటులో యూరియా

### కేశంపేట వ్యవసాయ అధికారిని శిరీష



కేశంపేట ఆగస్టు7 ప్రభాతవార్త

కేశంపేట మండల పరిధిలోని గ్రామాల రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారిని శిరీష తెలిపారు. గురువారం మండలానికి 450 బస్తలా యూరియా పిఎసిఎస్ కొత్తపేట కార్యాలయానికి వచ్చిందని శిరీష తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీ ధరల పై అద్దిస్తున్నామని యూరియా కావలసిన రైతులు తమ ఆధార్ కార్డ్, లేదా వ్యవసాయ పట్టా పాస్ బుక్‌తో పాటు వచ్చి యూరియా తీసుకు వెళ్లాలని రైతులకు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల పరిధిలో ని రైతులు సద్విని యోగం చేసుకొని, పంటల ఉత్పత్తిని పెంచే దిశగా ముందడుగు వేయగల రని. వ్యవసాయ అధికారి శిరీష తెలిపారు.

## రిజర్వేషన్ల సాకుతో బిసిలకు మోసం

**నవాబుపేట ఆగస్టు 7,ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలను మోసం చేదానుకే రిజర్వేషన్ల తంతును ముందుకు తీసుకువచ్చిందని బిజెపి జిల్లా కార్యదర్శి సార జగన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిసిల కోసం 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని భావించడంలో అంతా ర్యం దాగి ఉన్నదని ఆయన తెలిపారు. ఒక సామాజిక వర్గానికి సంబంధించిన ఓట్లకోసం 10 శాతం రిజర్వేషన్లను అమలు చేసి బిసిలను మోసం చేయాలని చూస్తోంని ఆయన ఆరోపించారు. ఇప్పటి వరకు ఒక్క బిసిని ప్రధాన మంత్రిని చేసి ధాఖలాలు కాంగ్రెస్ పార్టీలో లేదని ఆయన తెలిపారు. కులగణన ఒక భూటకమని నిజమైన గణన పూర్తిస్థాయిలో నిర్వహించలేదని తప్పుడు లెక్కలతో ప్రభుత్వం గారడి చేతోందని ఆరోపించారు. బిజెపి పాలనలో బిసిలకు ప్రాతినిధ్యం ఉన్నదనేదానికి నిలువెత్తు సాక్ష్యం ప్రధాని మోదియేనని, పలువురు మంత్రులకు స్థానం కల్పించి ఘనత పార్టీకి ఉందని తెలంగాణలో లధనఉకారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రిని చేయడానికి పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. నిజమైన కులగణన అవసరమని వివరించారు.

## పాఠశాలకు కుర్చీలను అందించిన పూర్వవిద్యార్థి



కుర్చీలను అంజేస్తున్న పూర్వవిద్యార్థి

**నవాబుపేట ఆగస్టు 7,ప్రభాతవార్త :** తాను విద్యాబుద్దులు చేర్చుకున్న పాఠశాలకు తోచిన విధంగా సహాయ పడాలని భావించిన పూర్వ విదార్థి శేఖర్ స్వగ్రామం మీనపల్లికలాన్ ఉన్నత పాఠశాలకు గురువారం కొన్ని కుర్చీలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ విద్యా బుద్దులు నేర్చుకున్న పాఠశాలకు ఎంతకోంత సహాయం చేయాలని భావించి రుర్చీలను అంధించినట్లు చెప్పారు. ప్రతి పూర్వ విదార్థి కూడా ఈ విధంగా తోచిన సహాయాన్ని అంధించానలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పార్వ విద్యార్థి చేసిన సహాయానికి అభినందించారు.

### మృతురాలి కుటుంబానికి బిఎన్ఆర్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

**యాచారం,ఆగస్టు 7, ప్రభాతవార్త :**

యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి అనుబంధ గ్రామమైన పిల్లిపల్లి కి చెందిన ఉండేలా జంగమ్మ హఠాత్తుగా బుధవారం మృతి చెందారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి అక్కడికి చేరుకొని తన మానవత భావాన్ని చాటుతూ మృతురాలి కుటుంబానికి 10,000 రూపాయలుఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంగళ్ళ జోగిరెడ్డి, కంబాలపల్లి మల్ రెడ్డి , ముచ్చర్ల వెంకటరమణ, నుకం మహేందర్, పంది సుధాకర్ పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు

**కీసర,ఆగస్టు7,ప్రభాతవార్త:**

దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న ప్రజలు,బిల్డర్లు,లేవుట్ అభివృద్ధి దారులు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమీషనర్ వెంకటరెడ్డి హెచ్చరించారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములు,పార్కు స్థలాలు,చెరువు శిఖంలు,ఎఫ్టీఎల్,బఫర్‌జోన్ ప్రాంతాలు,మాస్టర్ ప్లాన్‌లో చూపబడిన రహదారులు,నాళాలపై ఆక్రమణలు చేసి అభివృద్ధి పనులు చేసినచో కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఇలా నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు చేస్తే సంబందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపల్ కమిషనర్ లేదా టౌన్ ప్లానింగ్ శాఖను సంప్రదించగలరన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సామూహిక 'రక్షా బంధన్'




రాఖీలు కట్టుకుంటున్న విద్యార్థులు.

**తాండూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** తాండూరు మండలం అంతారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో సామూహిక రక్షా బంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నాకు నీవు రక్ష – నీకు నేను రక్ష – మనందరం దేశానిక రక్షణగా నిలవాలనే నినాదంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్‌కుమార్, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులు ఒకరికొరరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్ రక్షాబంధన్ ప్రాముఖ్యత, అక్క తమ్ముడి అనుబంధాల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లికార్జున స్వామి, లక్ష్మారెడ్డి, ప్రభావతి, స్రవంతి,శ్రీవాణి,నీత,భారతి,అంగన్‌వాడి టీచర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సామూహిక వరలక్ష్మి వ్రత ఆహ్వానం

**షాబాద్ షాబాద్ ఆగస్టు 7, ప్రభాతవార్త:** షాబాద్ మండల కేంద్రంలోని శ్రీమతి వెలగపూడి విమలావతి మోమోరియాల్ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో శుక్రవారం (ఆగస్టు 8) ఉదయం 10:00 గంటలకు భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని బ్రాహ్మణుల ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో నిర్వహించనున్నారు. ఈ పవిత్ర కార్యక్రమానికి పాఠశాల పోషకులు, మాతలు, హితశిలు మరియు పూర్వ విద్యార్థులు తల్లిదండ్రులు హాజరై వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించవలసిందిగా పాఠశాల ప్రబందకారిని, కమిటీ సభ్యులు , ప్రధానాచార్యులు కె. వీరయ్య ఆహ్వానించారు.ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విశ్వ హిందూ పరిషత్ వికారాబాద్ జిల్లా కార్యదర్శి లతారెడ్డి హాజరై, తమ ఆధ్యాత్మిక సందేశాన్ని అందించనున్నారు. వ్రతానికి అవసరమైన సామాగ్రి పసుపు, కుంకుమ, తమలపాకులు, వక్కలు, పూలు, పండ్లు, అగరవత్తులు, గంధం, కర్పూరం, ఖర్జూరాలు, కొబ్బరికాయలు (2), కుడుకలు (5), బియ్యం, జాకెట్ పీస్, కలశం, గ్లాసు, చెంచా, తాంబాలం, దీపం, వత్తులు, నూనె, లక్ష్మీదేవి విగ్రహం మొదలైనవి ..

## ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 7, ప్రభాతవార్త:** తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టియుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టియుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రమోషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలల బలోపేతం కొరకు 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి ఇదే కౌన్సిలింగ్ లో భర్తీ చేయాలన్నారు. మ్యూచువల్ బదిలీ పొందిన ఉపాధ్యాయు ల సీనియార్టీని పరిగణలోకి తీసుకొని సీనియార్టీ జాబితాలలో చేర్చాలని కోరారు. పదోన్నతుల ప్రక్రియ ముగిసేంతవరకు ఉపాధ్యాయుల సర్దుబాటును తాత్కాలికంగా నిలిపివేయాలన్నారు.ఐఎఎస్ లను, ఇతర శాఖల అధికారులను జిల్లా విద్యా శాఖ అధికారులుగా నియమించడం సరికాదని, సర్వీస్ రూల్స్ సమస్య కోర్టు పరిధిలో ఉన్నందున, కోర్టు తీర్పుకు లోబడి సీనియర్ ప్రధానోపాధ్యాయులకు డిప్యూటీ ఈవోలుగా పదోన్నతి కల్పించి, ఎఫ్ఎసి డీఈవోలుగా నియమించాలని డిమాండ్ చేశారు. కోర్టు తీర్పుననుసరించి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన 57 మెమో ద్వారా పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ ఆరోగ్య కార్డు పథకంను ప్రారంభిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికి ఇప్పటి వరకు అమలు చేయడం లేదని వెంటనే ఈహెచ్ఎస్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. పెండింగ్ బిల్లు లను వెంటనే విడుదల చేయాలని,పిఆర్సి కమిటీ నుండి నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని, బకాయి పద్ద 5 డీఏలు వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. స్థానికత ప్రాతిపదికగా జీవో 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. గురుకుల పాఠశాలల టైం టేబుల్ సవరించాలని, కేజీబివి, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, ఎయిడెడ్, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి మునీర్ పాషా మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ వర్క్ అడ్జస్ట్మెంట్ పేరిట ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను వ్యక్తిగతంగా పంపించడం ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. నిజంగా పారదర్శకంగా వర్క్ అడ్జస్ట్మెంట్ జరిగితే జాబితాను బహిర్గతపరచాలని డిమాండ్ చేశారు. కొందరు రాజకీయ నాయకులు అండదండలతో పైరవీలు చేస్తూ విద్యాశాఖను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. వర్క్ అడ్జస్ట్మెంట్ పేరిట విద్యార్థులకు లాభం కూర్చేదిగా పోయి నష్టపోయేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

అదేవిధంగా రెండుసార్లు ప్రమోషన్ తిరస్కరించిన వారి పేరును ప్రమోషన్ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఆవిర్భావ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కె. నారాయణ జిల్లా కన్వీనర్ ఏ. సుదర్శన్ శంకర్‌పల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంజయ్య శ్రీనివాస్ చారి, చేవెళ్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ద యానందం, శివానందం షాబాద్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొగులయ్య, రాము శర్మ కొందుర్గు మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, ఫరూక్ నగర్ మండల బాధ్యు లు మనీల, జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి శంకరయ్య మండలాల కార్యవర్గ సభ్యులు శ్రీనివాస రాజు, వెంకటేశ్వరరావు, జగదీశ్వర్, భారతి, వీరమని, బాబు నాయక్ పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ ద్వారా ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**కుల్కచర్ల, ఆగస్టు 7, ప్రభాతవార్త ః** కేంద్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పలు పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్బిఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయి కుమార్, ముత్యాల జ్ఞాన సుప్రబాత్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయి పల్లి గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే సేవలు పై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ద్వారా వార్షిక ప్రీమియం కేవలం 436 రూపాయలు చెల్లించి రెండు లక్షల రూపాయల జీవిత బీమా రక్షణ పొందవచ్చు అని దీనికి కాలపరిమితి 18 సంవత్సరాల ండి 50 సంవత్సరాల వరకు ఉంటుందని తెలిపారు. ఇంకా తక్కువ ప్రీమియం కలిగిన సురక్ష బీమా యోజన ద్వారా కేవలం సంవత్సరానికి 20 రూపాయలు చెల్లించి 2 లక్షల రూపాయల బీమా సదుపాయం పొందవచ్చని ఈ పథకానికి 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల లోపు వారు అర్హులని, అటల్ పెన్షన్ యోజన ద్వారా అతి తక్కువ పెట్టుబడితో వృద్ధాప్యంలో అత్యధిక ప్రయోజనాలు పొందడా నికి వీలు కలుగుతుందని ఈ పథకానికి 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వయసు వరకు అర్హులని వివరించారు. ఇవే కాకుండా




గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్బిఐ అధికారులు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంలో ఎస్బిఐ ముందుంటుందని గ్రామ గ్రామాన ఎస్బిఐ సేవలు అందుతున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సతీష్ కుమార్, వినోద్ కుమార్, కస్తూరి, డీజీఎం ఛానల్ మేనేజ్మెంట్ నితిన్ కుమార్, వికారాబాద్ రీజనల్ మేనేజర్ విద్యాధర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సత్యప్రసాద్, వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ భానోత్ యాదగిరి, చీఫ్ మేనేజర్లు మండల మినీ బ్యాంక్ నిర్వాహకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలతో దీర్ఘకాల వ్యాధులు నయం చేసుకోవచ్చు

### -జిల్లా టీబి అధికారి రవీంద్ర యాదవ్

**కుల్కచర్ల, ఆగస్టు 7, ప్రభాతవార్త ః** రోగులు తగు జాగ్రత్తలు పాటిస్తూ సరైన మందులు వాడడం వల్ల దీర్ఘకాల వ్యాధులైన క్షయ, ఎయిడ్స్, టిబి వంటి వ్యాధుల ు నయం చేసుకోవచ్చు అని జిల్లా టీబీ అధికారి రవీంద్ర యాదవ్, మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ తెలిపారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచెర్ల సబ్ సెంటర్ పరిధిలోని రాంనగర్, చల్లాపూర్, బొమ్మిరెడ్డిపల్లి గ్రామాల్లో టీబీ ముక్త అభియాన్ కార్యక్రమం లో భాగంగా క్షయ, రక్త పోటు, హెచ్ఐవి, మధుమేహం తదితర వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజుల పైబడి దగ్గు, చాతిలో నొప్పి, జ్వరం, బరువు తగ్గడం, ఆయాసము వంటి లక్షణాలు కలిగిన వారు తిమ్మడ పరీక్ష చేయించుకోవాలని వారు సూచించారు. పరీక్షల్లో రోగ లక్షణాలు కనబడితే పౌష్టికాహారం నిమిత్తం ప్రతినెల 1000 రూపాయలు వారి వారి బ్యాంకు ఖాతాలో జమ చేయబడతాయని ఆరు నెలల పాటు ఉచితంగా మందులు అందించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం 100 రోజులపాటు నిర్వహిస్తామని అవసరమైన వారు ఉచిత పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. గురువారం తదితర రోగాలతో బాధపడుతున్న 70 మంది పేషెంట్ల ు



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు.

గుర్తించి 35 మంది పేషెంట్లకు మరింత అవసరమైన పరీక్షలు ఎక్స్రే నిమిత్తం 102 వాహనంలో వికారాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. రోగాల ు చూసి ఎవరు భయం బాధ పడనవసరం లేదని మంచి వాతావరణంలో పౌష్టికాహారం మందులు వాడడం వల్ల రోగాలు నయమవుతాయని వారు రోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య, టీవీ హెల్త్ విజిటర్ రాజు నాయక్, 102 కెప్టెన్ ఉమర్, సూపర్వైజర్లు యాదమ్మ, వి ఆర్ జె కేర్,ఎన్జీవో సిబ్బంది రామచంద్రయ్య, రాములమ్మ, ఏఎన్ఎం సుజాత, ఆశా కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు



పూడూరు మండలం మన్నెగూడలో పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి.

**పూడూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త :** ప్రభుత్వ పథకాలపై విరక్తి చెంది బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి అన్నారు.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి సమక్షంలో మాజీ సొసైటీ చైర్మన్ నరిసింహారెడ్డి,మాజీ ఎంపిటిసి తాజుద్దీన్,పూడూర్ మాజీ సర్పంచ్ గోపాల్, పెద్ద ఉమ్మెంతాల్ మాజీ సర్పంచ్ శంకరయ్య, తిరుమలాపూర్ మాజీ సర్పంచ్ బాలు వారి అనుచరులు 200 మంది పార్టీలో కలిసారు.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ వారికి గులాబీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మన్నెగూడలో మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేషం .మాజీ ఏఎంసీ ,చైర్మన్ అజారుద్దీన్,మాజీ కో ఆప్షన్ సభ్యులు అజీముద్దీన్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి,మాజీ సర్పంచ్ దయాకర్,వినోద్‌గౌడ్,నాయకులు ప్రభాకర్‌గుప్తా, మహిపాల్‌రెడ్డి,వెంకటయ్య, లక్కం సత్యనారాయణ,సిహెచ్ నరసింహ,అంజిరెడ్డి,యువ నాయకులు ప్రవీన్ కుమార్,హరీశ్వర్‌రెడ్డి,పాండు,బాలయ్య,శ్రీనివాస్ వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ



జగ్గంగూడకు చెందిన బాధితునికి సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేసిన మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, పాల్గొన్న మాజీ వైస్‌చైర్మన్ ఇర్రి రవీందర్‌రెడ్డి, తదితరుల దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 7, ప్రభాతవార్త:** జగ్గంగూడ గ్రామానికి చెందిన పురుషోత్తం రాజుకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలు యాదవ్ పంపిణీ చేశారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ గ్రామంలో బాధితునికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్ మాట్లాడుతూ సిఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు ఆర్థికంగా వరం లాంటిందని ఆరోగ్యసేవలు పొందటానికి దోహదపడుతుందన్నారు. వైద్య సహాయ నిధి కింద ఆర్థిక సహాయంను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ సహకారంతో పేదలకు సిఎం రిలీఫ్‌ఫండ్ కింద ఆర్థిక సహాయం అందుతుందని పేద కుటుంబాలకు చేయూత నందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎఎంసి మాజీ వైస్‌చైర్మన్ ఇర్రి రవీందర్‌రెడ్డి, మూడుచింతలపల్లి మున్సిపాల్టీ సేవాదళ్ అధ్యక్షులు ఎండి జాఫర్, గ్రామశాఖ అధ్యక్షులు రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి, యూత్ అధ్యక్షులు ఆదిల్, జగ్గంగూడ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లులో ఓబిసిలకు రిజర్వేషన్లు అమలు చేయాలి




ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద దీక్షలో పాల్గొన్న వెంకటయ్య

**దుద్యాల్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** మహిళ బిల్లులో వోబీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని జిల్లా బీసీ నాయకుడు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, దుద్యాల గ్రామానికి చెందిన మేరుగు వెంకటయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ డిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన రెండు రోజుల ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు న్యాయం చేయాలని చూస్తుంటే, తెలంగాణ బీజేపీ మంత్రులు అడ్డుకోవడం విడ్డురంగా ఉందని వాపోయారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతో పాటు చట్ట సభల్లో కూడ రిజర్వేష న్లు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణ బిల్లు ు ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రభుత్వం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి రాష్ట్రపతి ఆమోదం పొందేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ తాలూక బీసీ సంఘం అధ్యక్షుడు మన్నె బస్వరాజ్ యాదవ్, బీసీ సంఘం నాయకులు యాదగిరి, సత్యపాల్, కృష్ణ, మ్యూర్, రాజు,కాశీ యాదవ్, గోపాల్ పాల్గొన్నారు.

### తల్లితో పాటు ఇద్దరు పిల్లలు అదృశ్యం

**ఘట్‌కేసర్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** భర్తతో గొడవపడి ఓ మహిళ తన ఇద్దరు పిల్లలతో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిదిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ రోడ్డు కనకదుర్గ వైన్స్ వెనుక నివాసం ఉంటూ కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న బండి సుబ్బలక్ష్మి (34) బుధవారం ఉదయం 6 గంటలకు తన కుమారుడు వికాష్ (12), తులసీ (11)లను తీసుకొని ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో వారి కోసం అంతటా వెతికినా ఆచూకి లభించకపోవడంతో సుబ్బలక్ష్మి అక్క పిండి గంగాభవాని ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సుబ్బలక్ష్మికి తన భర్త రంగారావుతో తరచుగా గొడవలు జరుగుతుండటంతో అతనిపై విరక్తి చెందిన ఆమె వెళ్లిపోయిందని పోలీసులకు తెలిపారు. ఈమేరకు మహిళ, ఇద్దరు పిల్లల మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని సమాచారం తెలిస్తే ఘట్‌కేసర్ ఎస్‌హెచ్ఓ సెల్ 8712662178, ఎస్ఐ 8712662184లకు తెలియజేయాలని సూచించారు.

## సంఘీగూడలో " ప్రగతి " దారులు

### ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం..



సంఘీగూడలో సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించిన నాయకులు

**నందిగామ ఆగస్టు 7, ప్రభాతవార్త :** నందిగామ మండలం మేకగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సంఘీ గూడెం కాంగ్రెస్ యువనేత, మాజీ వార్డు సభ్యుడు సుక్యనాయక్ ఆధ్వర్యంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.14 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. మేకగూడ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సంఘీగూడ, ధర్మే తండా, కోయిల్ బావి తాండ లా అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కాంగ్రెస్ యువనేత సుక్య నాయక్, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, జంగయ్య, ఏం శీను, రామచంద్రి, జంగయ్య, ఎం సత్యం, ఎన్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

**తలకొండపల్లి ఆగస్టు7,ప్రభాతవార్త :**

తలకొండపల్లి పరిధిలోని దేవునిపడకల్ గ్రామంలో కామినేని జనరల్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం ఆధ్వర్యంలో ఉచిత కామినేని జనరల్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మాట్లాడుతూ హైదరాబాద్ ఎల్బీ నగర్ ఉన్న కామినేని ఆసుపత్రిలో ఉచిత శిబిరం నిర్వహిస్తున్నారు,బాధితుల కోసం కామినేని ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలు, ఉచితంగా చూడబడినని బిపి,షుగర్, డాక్టర్లచే సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు మందులను ఉచితంగా పంపిణీ చేశారు, అలసటగా, బలహీనంగా కనపడుతున్నా, ముఖం పసుపు లేదా తెల్లగా మారినా, ఎదుగుదల ఆలస్యంగా అనిపిస్తున్నా, పొట్ట ఉండాల్సిన దానికంటే పెద్దగా కనిపించినా, ముఖం ఎముకల ఆకృతి అసాధారణంగా మారినా, తరచు జ్వరం లేదా ఇన్ఫెక్షన్లు వస్తున్నా, మూత్రం ముదురు రంగులో ఉంటున్నా వెంటనే గమనించి తలసేమియా సంబంధిత వైద్య పరీక్షలు చేయిచాలని ఆయన సూచించారు.పేషెంట్లకు ఈ లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స ప్రారంభిస్తే ప్రాణాలు కాపాడగలమని చెప్పారు.ఈ ఆరోగ్య శిబిరాల్లో, వైద్య నిపుణులు ప్రత్యక్ష రోగి సంరక్షణను అందిస్తారు. శిబిరంలో డయాబెటిస్‌ను పరీక్షించడానికి రక్తంలో చక్కెర పర్యవేక్షణ, కార్డియాలజీ, పీడియాట్రిక్, రక్తపోటు, పరీక్ష వైద్య శిబిరాన్ని టెస్టులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ల శ్రీవిద్య, జోష్ణవి, మార్కెటింగ్ టీం సందీప్, నర్సింగ్ సన్య, నాయకులు శ్రీను, బిక్షపతి, శ్రీను, నరసింహ, బాలరాజ్, అంజయ్య, చెన్నయ్య, బాలమ్మ, ముత్యాలమ్మ, రాములమ్మ గ్రామస్తులు పేషెంట్లు తదితరులు పాల్గొన్నారు.

### డిప్యూటీ తహసీల్దారుగా పదోన్నతి పొందిన ఆర్ఐ మంజులకి సన్మానం

**తలకొండపల్లి ఆగస్టు7, ప్రభాతవార్త :**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో ఇటీవల ఆర్ఐగా సేవలు అందించి హైదరాబాదు జిహెచ్ఎంసిలో డిప్యూటీ తహసీల్దారుగా పదోన్నతి పొంది బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా ఆర్ఐ మంజులని తలకొండపల్లి ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఆర్ఐ మంజుల పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ప్రెస్ క్లబ్ మాజీ మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య రిపోర్టర్లు మహేష్,శ్రీనివాస్, గణేష్ తదితరులు ఉన్నారు.

## చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలి




చేనేత దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మచ్చ సుధాకర్‌రావు

**జిల్లేడు చౌదరిగూడెం, అగస్టు, 7, (ప్రభాతవార్త):**

చేనేత వస్త్రాలను ప్రభుత్వం ప్రోత్సహించాలని బిజెపి చేనేత విభాగం రాష్ట్ర కన్వీనర్ మచ్చ సుధాకర్‌రావు అన్నారు. గురువారం యాదగిరిగుట్టలో నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వడ్డిలేని రుణాలు అందించాలి, చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరు దరించేల చూడాలి, చేనేత కుటుంబాలకు ప్రభుత్వం అండగ ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కారక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు పాల్గొన్నట్లు ఆయన పెర్కొన్నారు.

## బాధ్యతగా జాతీయ నులిపురుగుల దినోత్సవం నిర్వహించాలి



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్

**కుల్కచర్ల, ఆగస్టు 7, ప్రభాతవార్త ః** ప్రతి ఒక్కరూ బాధ్యతగా నులిపురుగుల దినోత్సవం చేపట్టాలని మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రాథమికఆరోగ్య కేంద్రంలో మండల స్థాయి అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్స్‌తో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వయసులో తరచుగా వచ్చి నులిపురుగులు ఆదిలోనే బాగు చేయాలంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆగస్టు 11న అన్ని పాఠశాలలు అంగన్వాడి సెంటర్స్ లో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లల వరకు ఆల్బెండజోలు మాత్రలు అందజేయాలన్నారు. మండలంలో వందకు వంద శాతం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు చొరవ తీసుకోవాలని 11న మిస్సయిన పిల్లలకు ఆగస్టు 18న మాత్రలు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ నాయక్, మండల విద్యాధికారి హాబీబ్ అహ్మద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ యాదమ్మ, అంజమ్మ, వివిధ పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు, స్థానిక పీహెచ్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిట్టలగూడెంలో.. ప్లాట్ల లొల్లి

**నందిగామ ఆగస్టు 7 ప్రభాతవార్త:** పచ్చని పల్లెల్లో భూ వివాదం కార్చిచ్చుకు తెరలేపాయి. నందిగామ మండల కేంద్రం రెవెన్యూ శివారు పిట్టల గూడెం గ్రామంలో 628 సర్వే నెంబర్లో ఏర్పాటు చేసిన రైసింగ్ సన్ వెంచర్ లో2008 లో రాస్సు బెర్రీ హౌసింగ్ ప్రైవేట్ లిమి టెడ్ వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్లు చేశారు. గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి జెసిబి తో ప్లాట్లను ధ్వంసం చేస్తున్నారని ప్లాట్ల బాధితులు గగ్గోలు పెట్టారు. ఈ వెంచర్‌లో హైదరాబాద్‌కు చెం దిన షబానా బేగం వద్ద200 గజాలు ప్లాట్ నెంబర్ 89 కొనుగోలు చేసినట్లు బాధితుడు గంగిశెట్టి మురళి ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే మరోవైపు రాజు ఈ భూమి తన దని, ఈ భూమినికొని రిజిస్ట్రేషన్ చేసు కున్నట్లు, చెబుతూ జెసిబి తో పనులు చేపట్టారు. భూమిని చదును చేస్తూ, ప్లాట్ల హద్దులను ధ్వంసం చేస్తున్నాడంతో బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నా భూమి అని ఒకరు.. ఈ భూమిలో నా ప్లాట్ ఉందని మరొకరు ఇరు వర్గాల మధ్య వాగ్వివాదం చెలరేగి ఘర్షణకు తావివ్వడంతో గ్రామస్తుల జోక్యంతో జెసిబి పనులను నిలిపివేయించారు.



వివాదాస్పదమైన ప్లాట్ల భూమిలో జెసిబితో పనుల దృశ్యం.